




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 28 జూన్ 2025 పేజీలు : 04


# రూ.3.03 కోట్ల విలువచేసే 1216 మొబైల్ ఫోన్లను బాధితులకు అందచేసిన జిల్లా ఎస్‌పి పి.జగదీష్





రికవరీ చేసిన మొబైళ్లను చూపుతున్న జిల్లా ఎస్‌పి జగదీష్ ,బాధితురాలికి మొబైల్ అందచేస్తున్న ఎస్‌పి

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 27 ప్రభాతవార్త**

పోలీస్ శాఖ రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను అనంతపురం పోలీస్ పేరెడ్ మైదానంలో జిల్లా ఎస్‌పి జగదీష్ ఆధ్వర్యంలో సెల్ ఫోన్ల యజమానులకు అందచేశారు. గతంలో రికవరీ చేసి ప్రజలకు అందచేసిన ఫోన్లతో కలిపి ఇప్పటి వరకు జిల్లా పోలీసుశాఖ అందచేసిన మొబైల్ ఫోన్లు 12,594కు చేరింది. వీటి విలువ దాదాపు 24.11 కోట్ల రూపాయల విలువ వుంటుందని జిల్లా ఎస్‌పి తెలిపారు. జిల్లా పోలీసు సేవల పట్ల ప్రజల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది. పోయిన ఫోన్లు తిరిగి చేతికి అందడంతో బాధితుల్లో ఆనందం వెల్లివిరిసింది. . జిల్లా ఎస్‌పి పి.జగదీష్ శుక్రవారం 3.03 కోట్లు విలువ చేసే 1216 సెల్ ఫోన్లను బాధిత ప్రజలకు అందచేశారు. ఇప్పటి వరకు రికవరీ చేసి అందచేసిన 12,594 ఫోన్లలో దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాలలోని బాధితులకు ముట్టజెప్పిన ఫోన్లు 1179. మన రాష్ట్రంలోని అనంతపురం కాకుండా మిగిలిన 18 జిల్లాల బాధితులకు అందజేసినవి 2,795. రికవరీ చేసి అందజేసిన మొబైల్ ఫోన్లు విలువ 499 నుండి 1,41,000 వరకు వున్నాయి. సెల్ ఫోన్ దుకాణం నిర్వాహకులైనా, వ్యక్తులైనా ఎవరైనా సరే అపరిచితులు అమ్మే ఫోన్లను కొనుగోలు చేయొద్దని ఎస్‌పి సూచించారు. అమ్మేవారు పరిచయస్తులైనా సరే బిల్లులు, సంబంధిత మొబైల్ ఫోన్ వివరాలు కల్గిన బాక్సు వుంటేనే కొనాలన్నారు. ఆర్టీసి బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, తదితర ప్రదేశాల్లో మోసపు మాటలతో నమ్మబలికే వారి పట్ల ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్‌పి విజ్ఞప్తి చేశారు. అపరిచితులతో ఫోన్ కొనడం వల్ల ఇటు సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు, అటు కొన్న వ్యక్తి కూడా నష్టపోతారన్నారు. మొబైల్ ఫోన్లు తస్కరించే వారిపై ప్రత్యేక నిఘా వేసినట్లు తెలిపారు. ప్రజలు పోగొట్టుకున్న సెల్ ఫోన్లు జవాబుదారీగా అందించేందుకు కృషి చేసిన జిల్లా పోలీస్ సైబర్ విభాగం సిఐ షేక్‌జాకీర్, సిబ్బందిని జిల్లా ఎస్‌పి జగదీష్ అభినందించారు.

# చంద్రబాబునాయుడు మోసపూరిత హామీలను ప్రజలకు వివరించండి

- ప్రభుత్వం మెడలు వంచి పనులు చేయిస్తాం కార్యకర్తలకు అండగా ఉంటాం
- వైయస్సార్ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామక్రిష్ణారెడ్డి
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి తరలివచ్చి వైసీపీ శ్రేణులు




వైకాపా పార్టీ కార్యలయాన్ని ప్రారంబిస్తున్న సజ్జల రామక్రిష్ణారెడ్డి, సమావేశంలో మాట్లడుతున్న సజ్జల

**బుక్కరాయసముద్రం, జూన్ 27 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లడుతున్న శైలజనాథ్

చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయక ప్రజలను మోసం చేశారు. ఎన్నికల మేనిఫెస్టులో సూపర్ సిక్స్ తో పాటు 143 హామీలను అమలుచేస్తానని మోసంచేసి అధికారంలోకి వచ్చారని రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో వైయస్సార్ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామక్రిష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయం ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావుపూలే, దివంగతనేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళలర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకేశైలజనాథ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగ సజ్జల రామక్రిష్ణారెడ్డి మాట్లడుతూ చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను మరచిపోయింటారు. అలా మరచిపోకుండా రాష్ట్రంలో ఉన్న 5 కోట్లు మంది ప్రజలకు గుర్తుచేసి గత సంవత్సరంలో ఎంత బాకిపడినాడు వారి లెక్కల్లోనే వైకాపా అధ్యక్షులు వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంబించారు. అందులో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోకూడ దీన్ని ప్రారంబిస్తున్నం, గతంలో వైకాపా ప్రభుత్వం ఉన్నప్పుడు 2019 నుండి 2024 వరకు జగన్‌మోహన్‌రెడ్డి ఏమి కార్యక్రమాలు చేసినది చెప్పడానికి రోజుంతా సరిపోయేదికాదు, చంద్రబాబునాయుడు ఏమిఏమి చేయలేదు వ్యవస్థలను బ్రష్టు పటిటించారో చెప్పడానికి వారంకూడ సరిపోదు. జగన్మోహన్‌రెడ్డి 5 సంవత్సరాల్లో 10యేండ్లు ముందుకు తీసుకపోతే ఒకే సంవత్సరంలో 15 యేండ్లు వెనక్కు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు దే దీన్ని గిన్నీస్ బుక్‌లోకూడ ఎక్కించవచ్చును. ఆయన రాగానే పెన్షన్ ఇచ్చారు. 5లక్షల మందికి ఎగనామం పెట్టి వారికి పెన్షన్ తొలగించారు. ఆయన టారిగెట్ 10లక్షలు కొత్తవి మంజూరు చేయక పాతపే తొలగిస్తున్నారు. అనంతరం రీజనల్ కోఆర్డినేటర్ మిథున్‌రెడ్డి మాట్లడుతూ చంద్రబాబుమోసాలను గుర్తుచేసేందకే ఈ కార్యక్రమం సంపద సృష్టిస్తానన్న చంద్రబాబు ఇప్పుడు సంపద ఎలా సృష్టించాలో సూపర్ సిక్స్ హామీలు ఎలా అమలు చేయాలో చెవిలో చెప్పాలంటున్నారు. ఏడాదికాలంలోనే చంద్రబాబు ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లడుతూ ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వైకాపా పార్టీ గెలుపు ఖాయం, టీడీపీ కూటమిపై రోజురోజుకూ ప్రజా వ్యతిరేకత పెరుగుతుంది. టిడిపీ ఓటమి ఖాయమని చాలా సర్వేలు వెల్లడిస్తున్నాయి. చంద్రబాబు, లోకేస్ జగన్ జపం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు గిట్టుబాటు ధరలేదు, రైతులను గాలికి వదిలేసి మద్యం వ్యాపారులకు మాత్రమే గిట్టుబాటు ధరకల్పించారు. మాజీమంత్రి శైలజనాథ్ మాట్లడుతూ ప్రజాసమస్యలపై పవన్‌కల్యాణ్ ఎందుకు మౌనంగాఉన్నారు. మహిళలపై అఘూయిత్యాలు జరుగుతున్న ఎందుకు మాట్లడరు, దళిత గిరిజన బాలికల పై అఘాయిత్యాలు జరిగితే పవన్కు పట్టదా ఇవన్నీ నిలదీయడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారు. జగన్మోహన్‌రెడ్డి అభిమన్యుడు కాదు పద్మయూహాంలో ఓడిపోవడానికి అర్జనుడు, మీ బెదింపులకు ఎవ్వరు ఇక్కడ బయపడరు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు పరిశీలకు నరేష్, సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఉషాశ్రీచరణ్, నియోజకవర్గం సమన్వయకర్తలు తలారి రంగయ్య, వెంకటరామిరెడ్డి, పెద్దారెడ్డి, దీపిక, శ్రీదర్, తదితిరులతోపాటు జిల్లా నాయకులు, శింగనమల నియోజకవర్గం లోని జడ్పిటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

# సీఎం రాకపై ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి , కలెక్టర్ , జెసి

**కొత్తచెరువు జూన్27 ప్రభాతవార్త.**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సత్యసాయి జిల్లా పర్యటనలో భాగంగా కొత్తచెరువు మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లా పరిషత్ పాఠశాలలో సభా ప్రాంగణాన్ని మరియు విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖి. సిఎం వేదిక , విద్యార్థులతో పాటు ముఖ్యమంత్రి ,మంత్రులతో కలసి సహ పంక్తి ఏర్పాట్లను పరిశీలించిన విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు, జిల్లా కలెక్టర్ చేతన్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్జెడి శ్యాముల్ డీఈవో కిష్టప్ప డి ఐ ఈ ఓ సయ్యద్ మోలా ఎంఈఓ జయ చంద్ర హెచ్ఎం గోపాల్ మరియు అధికారులు ప్రజాప్రతినిధులు , కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించండి

## దిశ కమిటీ చైర్మన్, ఎంపీ బి.కె.పార్థసారథి

**శ్రీ సత్యసాయి జిల్లా, జూన్ 27, ప్రభాతవార్త ప్రతినిధి**




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బీకే.పార్థసారథి చిత్రంలో జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేలా అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని హిందూపురం పార్లమెంటు సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశా) చైర్మన్ బి. కె. పార్థసారథి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్, దిశా మెంబర్ సెక్రెటరీ టి.ఎస్.చేతన్ ఆధ్వర్యంలో దిశా చైర్ పర్సన్, హిందూపురం ఎంపీ బి.కె.పార్థసారథి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ వీ. రత్న, ఎమ్మెల్యేలు పల్లె సింధురా రెడ్డి, కందికుంట వెంకటప్రసాద్, ఎం.ఎస్.రాజులు హాజరయ్యారు. ముందుగా దిశా చైర్మన్, హిందూపురం ఎంపీ బి.కె.పార్థసారథి మాట్లాడుతూ.... ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లికి వందనం కార్యక్రమం ద్వారా దాదాపు 67 లక్షల మంది విద్యార్థులు లబ్ధిపొందారని, అయితే, గత ప్రభుత్వంలో చేపట్టిన భూ సర్వేలో ఏర్పడిన లోపాలు, సాంకేతిక కారణాలతో కొంతమందికి పడలేదని, ఈ లోపాలను సరిచేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల లబ్ధిని పూర్తిగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ( పి ఎం కిసాన్) పథకం కింద అర్హత కలిగిన రైతులకు సంవత్సరానికి రూ.6000/ నేరుగా వారి ఖాతాల్లో డీబీటీ ద్వారా జమ చేయబడుతోందని, అలాగే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు అదనంగా ప్రతి కుటుంబానికి రూ.14000/ ఆర్థిక సహాయం అందిస్తున్నామని, భూమి కలిగిన వివాహిత కుమార్తెలు కూడా ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చునని వ్యవసాయ అధికారి చెప్పగా అర్హులైన వారిని గుర్తించి పథకాల లబ్ధిని అందించాలని ఎంపీ అన్నారు. కేవలం రూ.456లు వార్షిక ప్రీమియం చెలిస్తే ప్రమాదవశాత్తు మరణం లేదా శాశ్వత అంగవైకల్యం సంభవించినచో రూ.2 లక్షల బీమా లబ్ధి కలుగుతుంది. ఇందులో సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలన్నారు. ఉపాధిహామీ పథకం క్రింద మంజూరు అయిన పనులను గతంలో ఎందుకు క్లోజ్ చేశారు. ఆ పనుల మొత్తం విలువ ఎం? క్లోజ్ అయిన పనులను గుర్తించి 10 రోజుల్లో నివేదికను ఇవ్వాలని డ్వామా పీడి ను ఆదేశించారు. జిల్లాలో రూ 3 వేల కోట్లతో జరుగుతున్న జాతీయ రహదారుల పురోగతిని సమీక్షించి, పనులను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. అలాగే దెబ్బ తిన్న సర్వీస్ రోడ్లను మరమ్మత్తులు చేపట్టాలన్నారు. పట్నంలో మత్స శాఖ కు చెందిన చెరువులో గత 7 సంవత్సరాలుగా సొసైటీ సమస్య ఉందని, దీనిని పరిష్కరించడానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయుల స్థానంలో మరొకరిని ఎంటనే నియమించాలన్నారు. జిల్లా పరిషద్ లో అందరికీ అందుబాటులో ఉన్న ఆధార్ సెంటర్ ను మార్చుతున్నట్లు వార్తలు వస్తున్నాయని, ఆ కేంద్రాన్ని మార్చకుండా అక్కడే ఉంచాలన్నారు. రైతులకు 64 వేల క్వింటాల వేరుశెనగ రాయితీ విత్తనాలను ప్రభుత్వం కేటాయించిందని, ఇప్పటి వరకు 50 వేల క్వింటాళ్లను సరఫరా చేసినట్లు అధికారులు తెలియజేశారు. జిల్లాకు 3095 కొత్త పెన్షన్స్ మంజూరయ్యాయని, గ్రామ సభలు నిర్వహించి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ దిశ కమిటీ ద్వారా ప్రజాప్రతినిధులు పలు సలహాలు సూచనలు తీసుకొని కేంద్ర ప్రభుత్వానికి వెల్లడించడం జరుగుతుందన్నారు. ఈ కమిటీ సభ్యులు సమావేశంలో లేవనెత్తిన అంశాలన్నిటిని నోట్ చేసుకున్నామని వాటిపై దృష్టి కేంద్రీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో దిశా కమిటీ సభ్యులతో పాటు డి ఆర్ డి ఏ పిడి నర్సయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శుభదాస్, విద్యుత్, గృహ నిర్మాణం, జిల్లా పౌరసరఫరాలు, మత్స్యశాఖ, తదితర జిల్లా అధికారులు, ఎంపిపీలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కలకలం రేపిన ఇల్లు దోపిడీ

- రెండు జిల్లాల పోలీస్ టీంలు రంగంలోకి.. - తుపాకీ, కత్తులు చూపి 15 తులాల బంగారం చోరీ - నార్త్ ఇండియా గ్యాంగ్ పనే..?




దోపిడికి గురైన ఇల్లు , ఘటనాస్థలిని పరిశీలిస్తున్న సిఐ ఆంజనేయులు

**హిందూపురం జూన్ 27 ప్రభాతవార్త**

హిందూపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఇల్లు దోపిడీ సంఘటన అటు ప్రజలు, ఇటు పోలీసు వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. హిందూపురం బెంగళూరు ప్రధాన రహదారి పక్కన ఉన్న వెంకటాద్రి గ్రీన్స్ కాలనీలో గురువారం రాత్రి 8:30 నుంచి 9:15 వరకు దోపిడీ సంఘటన జరిగినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. సడ్లపల్లి లో సిమెంటు దుకాణం నిర్వహిస్తున్న వ్యాపారి నిత్యానంద రెడ్డి నివాసంలో దోపిడీకి పాల్పడేందుకు సాయంత్రం 6:30 గంటల నుంచి దొంగలు పక్కా స్కెచ్ వేసినట్లు అమలు చేశారు. ఇంటికి సమీపంలో ఓ కారులో వేచి ఉన్న నలుగురు దొంగలు అదను చూసి దోపిడీకి తెగబడ్డారు. ఇంటి తలుపులు లాక్ చేయకుండా ఉండటమే దొంగతనానికి కారణమని, అదే వారి పని సులువుగా చేసేందుకు దోహద పడిందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. నిత్యానంద రెడ్డి ఇంట్లో భోజనం చేస్తున్న సమయంలో ఒకసారి నలుగురు దొంగలు ప్రవేశించి మెడపై కత్తులు తుపాకీ గురిపెట్టి ఇంటి బీరువాలోని బంగారు నగలన్నీ తెచ్చి ఇవ్వాలని బెదిరించారు. ఆ సమయంలో నాలుగేళ్ల చిన్నారిని కొట్టి ఇంటివారిని దొంగలు భయభ్రాంతులకు గురిచేశారు. ఇంట్లో నిత్యానంద తోపాటు భార్య, కూతురు, తల్లి, తండ్రి వున్నారు. నీటుగా బట్టలను వేసి ఇన్సర్ట్ చేసుకుని చూసేందుకు ఉద్యోగస్తు లలా దొంగలు ఉన్నారని, వారంతా హిందీలో మాట్లాడుకున్నారని అందులో ఒకరు ఒకపదాన్ని కన్నడలో కూడా మాట్లాడినట్లు పోలీసుల విచారణలో తెలిసింది. అంతేకాకుండా ఎవరినో చంపేందుకు తాము సుపారి తీసుకొని ఇక్కడికి వస్తే, తాము వచ్చిన అడ్రస్ రాంగ్ అని వాళ్ళ హిందీలో మాట్లాడుకున్నట్టు కూడా తెలిసింది. ఇలా సంభాషించడం కావాలనే పోలీసుల దర్యాప్తును డైవర్ట్ చేసేందుకే అన్నట్టు పోలీస్ వర్గాలు పేర్కొంటున్నాయి. నిత్యానంద తల్లిదండ్రులను, చిన్నారిని, భార్యను ఒక గదిలో వేసి బీగంవేసిన తర్వాత అతనిని దేవుడిగదిలో చేతులకు బ్యాండ్‌తో కట్టేసి ఆ గదికి కూడా లాక్ చేసి అక్కడినుంచి నింపాదిగా తమ పని ముగించుకొని దొంగలు వెళ్లిపోయారు. 15 తులాల బంగారు ఆభరణాలు దోపిడీకిగురైనట్టు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా నిత్యానంద భార్య, తల్లి మెడలో ఉన్న మాంగళ్యం బంగారు గొలుసును తీసుకొన్న దొంగలు తాళిబొట్లను బాధితుల రిక్వెస్ట్ మేరకు వెనక్కి ఇచ్చినట్టు తెలిసింది. ఇంటిలో వెండి వస్తువులను మాత్రం దొంగలు తీసుకెళ్లకుండా వదిలేసి వెళ్లడం పోలీసులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మూడు వేల రూపాయల నగదు ఉంటే దానిని తీసుకెళ్లారు. దోపిడీ సంఘటన తీవ్ర కలకలం రేపడంతో డిఎస్పి మహేష్ సిఐ ఆంజనేయులు నేతృతంలో దర్యాప్తు ప్రారంభించారు. అనంతపురం, సత్యసాయి జిల్లా ఉమ్మడి ఎస్పీలు ఈ ఘటనను ఛాలెంజ్ గా తీసుకొని రెండు జిల్లాల పోలీస్ బృందాలను రంగంలోకి దించారు. దోపిడీ జరిగిన ఇంటికి కానీ ఆ పరిసరాల్లో సీసీ కెమెరాలు లేకపోవడంతో పోలీసుల విచారణలో కొంత ప్రతికూలంగా మారింది.

# మూడేళ్ల చిన్నారి కేరళలో విక్రయం

- కుటుంబ పోషణ భారంతో చిన్నారి విక్రయం - చిన్నారి విక్రయ ఘటనపై సోషల్ మీడియాలో వైరల్
- స్పందించిన పోలీసులు.. హుటాహుటిన కేరళకు - కేరళలో చిన్నారిని స్వాధీనం చేసుకున్న కదిరి పోలీసులు

**కదిరి, జూన్ 27 ప్రభాతవార్త**



డబ్బుల కోసం కన్న కూతురుని విక్రయించిన ఘటన శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో చోటు చేసుకోవడం కలవరమైంది. కదిరి రూరల్ మండలం మరవతాండకు చెందిన శ్రీవాణి, రవీంద్రనాయక్ ఉపాధి నిమిత్తం కేరళకు వలస వెళ్లారు. అక్కడే కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. వారికి మూడో సంతానమైన మూడేళ్ల చిన్నారి జశ్వితబాయిని, కేరళ రాష్టాంలో కొతాయం అనే ప్రాంతానికి చెందిన రాజేష్ అనే వ్యక్తికి విక్రయించి గుట్టు చప్పుడు కాకుండా స్వస్థలానికి చేరుకున్నారు. చిన్నారిని రెండు నెలల క్రితమే విక్రయించినప్పటికీ బయటకు పడకుండా శ్రీవాణజ, రవీంద్రనాయక్ దంపతులు జాగ్రత్తలు పడ్డారు. అయితే అదే గ్రామానికి చెందిన రామచంద్రనాయక్, వారి బంధువులు కేరళ రాష్ట్రానికి ఉపాధికోసం వెళ్లారు. కొతాయం ప్రాంతంలో కూలీపనులు చేసుకుంటున్న వీరికి ఆ చిన్నారి కంఠ పడింది. మా పాప మీ దగ్గర ఎందుకుందని రాజేష్ అనే వ్యక్తిని వారు నిలదీయగా, అయితే ఆ ప్రాంతంలో పలుకుపబడి ఉన్న రాజేష్, రామచంద్రనాయక్ ఉండే అద్దె ఉన్న ఇంటి యజమానిని బెదిరించి ఖాళీ చేయించారు. మరువతాండాకు చేరుకున్న రామచంద్రనాయక్ వారి బంధువులను పిలిపించి జరిగిన విషయాన్ని తెలిపారు. మూకుమ్మడిగా అందరూ కలిసి దంపతులను నిలదీయడంతో అసలు విషయం బయట పడింది. ఈ దశలో ఇరువురు ఘర్షణ పడి గాయాలు కావడంతో ఆసుపత్రికి చేరారు. పూర్తి స్థాయిలో చిన్నారి విక్రయ ఘటన బయట పడటంతో ఈ వ్యవహారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారి, పోలీస్‌స్టేషన్‌కు పంచాయితీ చేరింది. డిఎస్పీ శివనారాయణస్వామి అప్‌గ్రేడ్ స్టేషన్‌కు చేరుకుని ఘటనపై సిఐ నిరంజన్‌రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులను విచారించి చిన్నారి విక్రయ ఘటనను నివేదికను అందజేయాలని డిఎస్పీ ఆదేశించడంతో సిఐ నిరంజన్‌రెడ్డి చిన్నారి తల్లిదండ్రులు శ్రీవాణి, రవీంద్రనాయక్‌లను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించారు. తల్లిదండ్రులు జరిగిన విషయాన్ని ఒప్పుకోవడంతో ఎస్పికుంట ఎస్ఐ వలీబాషా ఆధ్వర్యంలో ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి కేరళకు పంపించారు. శుక్రవారం కేరళ రాష్టంలోని కొతాయం ప్రాంతానికి చేరుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. రాజేష్ అనే వ్యక్తి ఇంటిలో ఉన్న మూడేళ్ల చిన్నారి జశ్విత బాయిని స్వాధీనం చేసుకుని కదిరికి తీసుకొస్తున్నారు. సకాలంలో పోలీసులు చాకచక్యంగా స్పందించి ప్రత్యేక టీంను కేరళకు పంపి చిన్నారిని స్వాధీనం చేసుకోవడం పట్ల ప్రజలు, నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్, 22ఏ సమస్యల పరిష్కారానికి చర్యలు

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 27 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం రాత్రి మిగతా 4 లో...

# సజ్జల రాకతో వైసీపీ నేతల్లో ఉత్సాహం

- బుక్కరాయసముద్రం మీటింగు గ్రాండ్ సక్సెస్ - ఫలించిన డాక్టర్ శైలజనాథ్ ప్రయత్నాలు

**అనంతపురం, జూన్ 26, (ప్రభాతవార్త బ్యూరో)**

అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో వైసిపి నియోజకవర్గ కార్యాలయం ప్రారంభం సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన సభ గ్రాండ్ సక్సెస్ అయింది. వైసిపి కార్యకర్తలు, నేతల్లో ఉత్సాహాన్ని నింపినట్లు అయింది. వైసిపి రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమానికి హాజరు కావడంతో వైసిపి కార్యకర్తలు, నాయకులకు దిశా నిర్దేశం చేసినట్లు అయింది. వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉన్న నేతగా గుర్తింపు ఉండి, పార్టీలో కీలకంగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి ఈ కార్యక్రమానికి రావడంతో ఉమ్మడి అనంతపూర్ జిల్లాలోని వైసీపీ సమన్వయకర్తలు, ఇతర జిల్లా నేతలు భారీగా తరలివచ్చారు. ఇద్దరు ముగ్గురు మినహా నియోజకవర్గం పార్టీ సమన్యకర్తలంతా హాజరు కావడం విశేషం. సింగనమల నియోజకవర్గం వైసిపి సమన్వయకర్తగా డాక్టర్ శైలజా నాథ్ కొత్తగా బాధ్యతలు తీసుకున్నప్పటికీ బుక్కరాయసముద్రం సభను విజయవంతం చేశారు. డాక్టర్ శైలజనాథ్ ప్రయత్నాలు ఫలించాయి అని వైసీపీ కార్యకర్తలు భావిస్తున్నారు. బుక్కరాయసముద్రం సభలో ఒక క్యూఆర్ కోడ్ ను పార్టీ తరఫున వైసిపి రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఆ క్యూఆర్ కోడ్ ను సెల్ ఫోన్ లో స్కాన్ చేస్తే వైసీపీ ప్రభుత్వంలో జగన్ చేసిన అభివృద్ధి పథకాలు, ఎన్నికల్లో చంద్రబాబు హామీలు ఇచ్చి అమలు చేయనివి స్పష్టంగా అర్థం అవుతాయని, ఈ విషయాన్ని నియోజకవర్గాల్లో ఇంటింటా కార్యకర్తలు తిరిగి ప్రజలను చేతవంతం చేయాలని సజ్జల పిలుపునిచ్చారు. కూటం ప్రభుత్వ ఏడాది పాలనలో వైఫల్యాలను ఎత్తి చూపుతూ జనం దృష్టికి తీసుకెళ్లాలని సజ్జల రామకృష్ణారెడ్డి కార్యకర్తలకు మిగతా 4 లో...



# శాకాంబరీ అలంకరణలో ఎల్లమ్మ

హిందూపురం టౌన్ జూన్ 27 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని నింకంపల్లి రోడ్డులో వెలసిన ఎల్లమ్మ దేవి ఆలయంలో ఆషాఢమాసం సందర్భంగా శుక్రవారం శాకాంబరీ అలంకరణలో ఎల్లమ్మ భక్తులకు దర్శనం ఇచ్చారు ఈ సందర్భంగా అమ్మవారికి మొదట వివిధ అభిషేకాలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఘనంగా నవీన్ జన్మదినం



నవీన్ నిశ్చల్‌ను సన్మానిస్తున్న నాయకులు

హిందూపురం టౌన్ జూన్ 27 ప్రభాతవార్త

ఏపీ అగ్రోస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు నవీన్ నిశ్చల్ జన్మదిన వేడుకలు శుక్రవారం హిందూపురం పట్టణంలోని తన కార్యాలయంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు నాయకులు నవీన్ ను కలిసి పూలమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకుల మధ్య నవీన్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, కిరణ్ గౌడ్, చిలమత్తూరు, లేపాక్షి మండలాల వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సజ్జల, మిథున్ రెడ్డిలను కలిసిన కెవిఆర్

హిందూపురం టౌన్ జూన్ 27 ప్రభాతవార్త



మిథున్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న కొండూరు వేణుగోపాల్ రెడ్డి

హిందూపురం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం బెంగళూరు ఎయిర్ పోర్టులో సజ్జల రామ కృష్ణారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డిలను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణా రెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డిలు కొండూరు వేణుగోపాల్ రెడ్డితో ముచ్చటించారు. వేణుగోపాల్ రెడ్డి వెంట వైసిపి నాయకులు కోటిపి హనుమంత రెడ్డి, కొల్లకుంట ఆనంద రెడ్డి, సీఎస్పీ నాగరాజు నాయకులు ఉన్నారు.

# మార్కెట్ యార్డ్ గోడౌన్‌ను పరిశీలించిన అధ్యక్షులు హనుమంత రెడ్డి

కనేకల్లు జూన్ 27 ప్రభాత వార్త



ఆగిపోయిన మార్కెట్ యార్డ్‌ను పరిశీలిస్తున్న అధ్యక్షులు హనుమంత రెడ్డి

కనేకల్ మార్కెట్ యార్డ్ భవన నిర్మాణం గోడలకే పరిమితమై అర్ధాంతరంగా ఆగిపోయిన మార్కెట్ యార్డ్ భవనాన్ని శుక్రవారం రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ గోడిసలపల్లి హనుమంత రెడ్డి స్థానిక టిడిపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ గోడిసలపల్లి హనుమంత రెడ్డి మాట్లాడుతూ. 1500మెట్రిక్ టన్నుల సామర్థం గల గోడౌన్ గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో 2014నుండి 2019 వరకు అప్పట్లో రాయదుర్గం మంత్రిగా పనిచేసిన కాలువ శ్రీనివాసులు గారు చొరవతో పనులు ప్రారంభించడం జరిగింది. మరి 2019 నుంచి 2024 వరకు గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల్లో సబ్ మార్కెట్ యార్డ్ పనులు జరగలేదు కనేకల్లో వరి పంట సాగు ఎక్కువ చేయడం జరుగుతుంది అది దృష్టిలో ఉంచుకొని మన కాలువ శ్రీనివాసులు గారు రైతులకు ఉపయోగంగా ఉండాలని ముందుచూపుతో గోదాములు కట్టడం జరిగింది మళ్లీ మన నాయకుడు ఎమ్మెల్యేగా రావడం రైతులకు మంచి రోజులు వచ్చాయని తెలియజేయడంకోసం గోడల వరకే పరిమితమై అర్ధాంతరంగా ఆగిపోయింది అన్నారు. చిన్న రస్తా సమస్యలతో ఎంతోమంది రైతులకు ఉపయోగపడే భవన నిర్మాణం ఆగిపోవడం ఏమిటి అని అన్నారు. స్థానిక నాయకులతో కలిసి రెవిన్యూ అధికారులను సంప్రదించి రస్తా సమస్యను పరిష్కరించుకొని గోడౌన్ చుట్టుపక్కల గల కంపచెట్లన్నీ తొలగించి అర్ధాంతరంగా ఆగిపోయిన మార్కెట్ యార్డ్‌ను పూర్తిచేయించి గోదాముకి నూతన వైభవాన్ని తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. పట్టా భూములైనా సరే రాస్తా ఇవ్వవలసిందేనని అని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్ యార్డ్ సభ్యులు చాంద్ భాషా మండల కన్వీనర్ లాలెప్ప క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజులు చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్ నాగప్ప వీఆర్వో పవన్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తల యూనియన్ నాయకులు ఎంపిక

## నాయకులుగా నాగమణి,మహదేవమ్మ లక్ష్మీదేవి

గుడిబండ జూన్ 27 ప్రభాతవార్త



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

సీఐటీయూ ఆధ్వర్యంలో యూనియన్ మహాసభలు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి శ్రీదేవి, ప్రధాన కార్యదర్శి జెడ్ పి శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గుడిబండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలుగా నాగమణి, కార్యదర్శిగా మహాదేవమ్మ, కోశాధికారిగా లక్ష్మీదేవిలను అంగన్వాడి కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే సెక్టార్ నాయకులుగా గుడిబండ కు బీమా భాయ్, మందలపల్లి సుజాతమ్మ, దేవీరమ్మ, రాళ్లపల్లి నాగవేణి, నాగరత్నమ్మ, మోరబాగల్ తిప్పమ్మ, నాగరత్నమ్మ, మినీ అంగనవాడి ప్రాజెక్ట్ అధ్యక్షురాలుగా కల్పనల ను ఏకగ్రీవంగా మినీ అంగనవాడి కార్యకర్తలు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరాపురం గుడిబండ మండలాలలోని అంగనవాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో జరుగుతున్న అవినీతిని అరికట్టండి



అధికారులకు అర్జీ ఇస్తున్న దృశ్యం

కంబదూరు, జూన్ 27, ప్రభాతవార్త

కంబదూరు మండలంలోని కూరాకుల పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనుల్లో అవినీతి జరుగుతున్నట్లు కొందరు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు వారు అక్కడ జరుగుతున్న ఉపాధి హామీ పనులపై విచారణ చేపట్టాలని స్థానిక సచివాలయంలో శుక్రవారం అధికారులకు వినతి పత్రం సమర్పించారు. స్థానికంగా లేనివారికి, పనిచేయని వారికి బిల్లులు చెల్లిస్తున్నారని అర్జీలో పేర్కొన్నారు. అర్జీ ఇచ్చిన వారిలో నాగరాజు, లింగారెడ్డి , గోపాల్, శ్రీనివాసులు, గోపాల్ పాల్గొన్నారు.

# అసంఘటిత రంగ కార్మికులకు చేయుతనివ్వడి

## ఎమ్మెల్యే కాల్వ శ్రేనివాసులు

## ఈ శ్రమ్ పోర్టులో తప్పక వివరాలు నమోదు చేయండి

రాయదుర్గం జూన్ 27 ప్రభాతవార్త

మహిళా స్వయం శక్తి సంఘాలకు ప్రభుత్వ విప్ కాలవ సూచ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రయోజనాలు అందేలా పట్టణ మహిళా స్వయం శక్తి సంఘాలు కృషి చేయాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు మహిళా సంఘాల సభ్యులపై ఉన్న నమ్మకంతో "ఈ శ్రమ్" పోర్టర్ ద్వారా కార్మికుల వివరాలు పొందుపర్చే గురుతర బాధ్యత అప్పగించారని వివరించారు. రాయదుర్గం పట్టణంలోని ఎన్జీవో హోమ్ లో శుక్రవారం పట్టణ మహిళా స్వయం శక్తి సంఘాలకు ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాయదుర్గం పట్టణంలో దాదాపు 25644 మంది కార్మికులు అసంఘటిత రంగంలో పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్ ద్వారా"ఈ శ్రమ్" పోర్టర్లో ఒక్కో కార్మికుడి వివరాలు నమోదు చేసినందుకు రూ.19 చెల్లిస్తుందని తెలియచేశారు. కార్మికులకు ప్రభుత్వం అందించే ప్రయోజనాలు మీరు నమోదుచేసి వివరాలపై ఆధార పడుతుందన్నారు. కార్మికులకు సేవ చేశామన్న సంతృప్తితో పాటు సంఘం సభ్యులకు ఆర్థిక వెసులుబాటు లభిస్తుందన్నారు. ఏదైనా ప్రమాదంలో కార్మికుడు మరణిస్తే ఆ కుటుంబానికి రూ. 2లక్షలు ప్రమాద బీమా కింద ఆర్థిక సాయం అందుతుందన్నారు. కుటుంబ పెద్ద తన కుటుంబ సభ్యులు, పిల్లలు బాగుండాలని ఏవిధంగానైతే కష్ట పడతాడో అదే విధంగా రాష్ట్ర ప్రజలు బాగుండాలని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్న కేంద్రం వద్ద తనకున్న వ్యక్తిగత పలుకుబడి ఉపయోగించి రాష్ట్రానికి ఎక్కువ నిధులు తేవటానికి ముఖ్యమంత్రి శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రజలు పస్తులు లేకుండా సుఖ సంతోషాలతో జీవించాలనే సంకల్పంతో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటే అమలు చేస్తున్నామన్నారు. కార్మికులకు, ప్రభుత్వం కల్పించే ప్రయోజనాలు అందించగలిగే అనుసంధాన కర్తలుగా పనిచేయాలని సూచించారు. అలాగే ఆదాయ వనరులు పెంపొంది మార్గాలపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.

# పంచాయతీలలో సర్పంచులదే కీలక పాత్ర



డిజిటల్ శిక్షణ కార్యక్రమంలో హాజరైన మహిళా సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు

కళ్యాణదుర్గం రూరల్ జూన్ 27 ప్రభాతవార్త

గ్రామాల్లో ప్రజలకు సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని డి ఎల్ డి ఓ నాగేశ్వరరావు మరియు ఎంపీడీవో వి ధనుంజయ శుక్రవారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికైన మహిళ సర్పంచులు పంచాయతీ కార్యదర్శులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కావాలని గ్రామంలో చేపట్టవలసిన పనులను అభివృద్ధి కార్యక్రమాల గురించి గ్రామస్థాయిలో అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంగా వ్యవహరించి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు .ఈ సమావేశంలో. నార్పల మండలం డిప్యూటీ ఎంపీడీవో బీవీ శైలజ, నార్పల మండలం పంచాయతీ సెక్రెటరీ గ్రేడ్ వన్ డి శ్యామల, డిప్యూటీ ఎంపీడీవో రంగనాయకులు, కంబదూరు డిప్యూటీ ఎంపీడీవో గూడన్న సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా రాష్ట్ర నాయకులను కలిసిన రాష్ట్ర వైకాపా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు

అమరాపురం జూన్ 27 ప్రభాతవార్త



వైకాపా ముఖ్య నేతలను కలిసిన దృశ్యం

అమరాపురం మండలానికి చెందిన వైకాపా సీనియర్ నాయకుడు రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వాలుకొండు కాంతరాజు శుక్రవారం రాష్ట్ర వైకాపా కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిని మరియు రివిజనల్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డిని రెడ్డిని మర్యాదపూర్వకంగా బాగేపల్లి సమీపంలో స్వాగతం పలికారు. ముఖ్యంగా బుక్కరాయసముద్రంలో జరిగే సమావేశానికి విచ్చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు ఘన స్వాగతం పలికారు. మడకశిర నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు ఆనంద రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు హల్కూరు సురేష్, నియోజకవర్గ వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పర్లపల్లి శివన్న, ఐటి చిత్తయ్య, బీడీ మూర్తి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బంకించంద్రఛటర్జీ జయంతి

గుత్తి, జూన్ 27 ప్రభాతవార్త




నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో శుక్రవారం పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో వందేమాతరం గీత రచయిత బంకిం చంద్ర ఛటర్జీ 187వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుల్లాయిబాబు, స్వర్ణాంబ, నారాయణరెడ్డి, వెంకటేష్, చన్నారెడ్డి, శామ్యూల్, దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ జగన్నాథ రథయాత్ర

హిందూపురం జూన్ 27 ప్రభాతవార్త



విహరిస్తున్న సుభద్ర సమేత బలరామకృష్ణులు

ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో హిందూపురంలో శ్రీ జగన్నాథ రథయాత్ర శుక్రవారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగింది. ముద్దిరెడ్డిపల్లి లోనే చౌడేశ్వరి ఫంక్షన్ హాల్ నుంచి ప్రారంభమైన యాత్ర పట్టణ ప్రధాన రహదారుల మీదుగా కొనసాగి శ్రీ వాసవి ధర్మశాలకు చేరుకుంది. ఒరిస్సాలోని పూరిలో ఇదే రోజు రథయాత్రను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా ఇస్కాన్ సంస్థ శ్రీ జగన్నాథ రథయాత్ర చేపట్టింది. ఇందులో భాగంగా ఇక్కడ జరిగిన రథయాత్రలో భక్తులు భారీగా తరలివచ్చారు. వాసు ధర్మశాలలో శ్రీకృష్ణ లీలలు సంబంధించి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పాల్గొన్న నాయకులు

# కోర్టు ఆదేశాలను అమలు చేస్తూ జీఓనెంబరు 36ప్రకారం జీతాలు పెంచాలి..!



రిలే దీక్షల్లో పాల్గొన్న ఇంజనీరింగ్ కార్మికులు.

ధర్మవరం, జూన్ 27(ప్రభాతవార్త)

జీఓ నెంబరు 36 ప్రకారం జీతాలు పెంచాలని మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికసంఘం అధ్యక్షుడు బొగ్గు నాగరాజు, జాయింట్ సెక్రటరీ బాబులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు రిలే ఖనిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కార్మిక వర్గాన్ని కట్టుబానిసలుగా మార్చే లేబర్కోడ్స్ రద్దుచేయాలని, తల్లికి వందనం పథకంతో సహా అన్ని రకాల సంక్షేమపథకాలను షరుతులు లేకుండా అమలు చేయాలని, ఆప్కాస్, ప్రైవేటు ఏజెన్సీలను అనుమతిం చవద్దు, మున్సిపల్ పారిశుద, ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్చేయాలని,వయోపరిమితి 62ఏళ్లకు పెచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యూటీ చెల్లించాలని తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్చేశారు. ఈ కార్యక్రమ లో ఇంజనీరింగ్ కార్మికసంఘం కోశాధికారి కాటమయ్య సలహాదారుడు యోగేష్ ఇంజనీరింగ్ విభాగం జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ పాల్గొన్నారు.

# టిడిపి గుత్తి పట్టణ రూరల్ కమిటీల ఏర్పాటు

గుత్తి, జూన్ 27 ప్రభాతవార్త



నూతన కన్వీనర్లుగా ఎంపికైన చౌదరి, బద్రివలి

తెలుగుదేశం పార్టీ నూతనంగా సంస్థాగత ఎన్నికలపై నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఎట్టకేలకు నూతన కమిటీని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రకటించారు. పట్టణ కన్వీనర్‌గా ఎంకె చౌదరి, ప్రధాన కార్యదర్శిగా గుత్తి ఆర్ఎస్‌కు చెందిన వడ్డే ప్రసాదును నియమించారు. అదేవిధంగా గ్రామీణ కన్వీనర్‌గా బేతాపల్లికి చెందిన బద్రివలి, కొత్తపల్లి గ్రామానికి చెందిన పల్లా సాంబశివయ్యను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ నాయకులు మాట్లాడుతూ తమకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జయరాం, ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకై కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# నకిలీ ఈ స్టాంపులు కుంభకోణం కేసు కళ్యాణదుర్గానికి బదిలీ

## పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు

## విచారణ వేగవంతం

## శనివారం విలేకరుల సమావేశం నిర్వహించే అవకాశం




కళ్యాణదుర్గం పట్టణ పోలీస్ స్టేషన్



నకిలీ ఈ స్టాంపులు కేసులు ప్రధాన నిందితుడు ఎర్రప్ప

కళ్యాణదుర్గం, జూన్ 27, ప్రభాతవార్త

కళ్యాణదుర్గంలో వెలుగుచూసిన నకిలీ ఈస్టాంపుల వ్యవహారంపై తీగ లాగితే డొంక కదులుతోంది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ స్టాంపులు కుంభకోణం రాజకీయ దుమారం లేపటంతో పాటు తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసును నమోదు చేసుకున్న అనంతపురం 2 టౌన్ పోలీసులు విచారిస్తున్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కుటుంబానికి చెందిన ఎస్ఆర్సీ కంపెనీ ప్రతినిధులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మీసేవ నిర్వాహకుడు ఎర్రప్ప అలియాస్ బాబుతోపాటు అతని భార్య భార్గవి, మోహన్ అనంతపురం 2వ పట్టణ పోలీస్టేషన్లో కేసు నమోదు చేశారు. నిందితులను అదుపులోకి తీసుకుని తొలుత అనంతపురం డీఎస్పీ ఆధ్వర్యంలో విచారణ జరిపారు. గురువారం కేసును కళ్యాణదుర్గం పట్టణ పోలీస్ స్టేషన్ బదిలీ చేసి నిందితులను అక్కడికి తరలించారు. ఈ నేపథ్యంలో కళ్యాణదుర్గం పోలీసులు ఆధ్వర్యంలో విచారణ వేగవంతం చేశారు.ఎర్రప్ప 2020 నుంచి ఇప్పటివరకు 13 వేలకు పైగా ఈస్టాంప్లు జారీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఎర్రప్ప, అతని భార్య భార్గవి, మోహన్ బ్యాంకు ఖాతాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. బ్యాంకు, ఇతర ఆర్థిక లావాదేవీలపై లావాదేవీలపై ఆరా తీస్తున్నారు. గతంలో మీసేవలో పనిచేసిన వ్యక్తుల వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు. కంబదూరు మండలానికి చెందిన ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి పోలీసులు విచారిస్తున్నారు. ఎర్రప్ప చేస్తున్న నకిలీ ఈస్టాంపుల వ్యవహారాన్ని తొలుత స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ అధికారులు గుర్తించారు. ఎర్రప్ప జారీ చేసిన ఈస్టాంపులు, ప్రభుత్వానికి జమైన నగదును పోల్చి చూడగా తేడాలు ఉన్నట్లు తేలడంతో విచారణ చేపట్టారు. నకిలీ ఈ స్టాంప్ కుంభకోణం పై రాష్ట్ర రెవిన్యూ , రిజిస్ట్రేషన్ స్టాంపుల మంత్రి అనగానీ సత్య ప్రసాద్ స్పందించారు. పోలీసుల అదుపులో ఉన్న ఈ స్టాంపుల కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున ఎర్రెప్ప అలియాస్ మీసేవబాబును శని,ఆదివారాలలో పోలీసులు అధికారికంగా అరెస్టు చూపించి కేసువివరాలను వెల్లడించే అవకాశం ఉంది. స్టాంప్ ల టాంపరింగ్ కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు హెచ్చరించారు. కళ్యాణదుర్గం నకిలీ ఈ స్టాంపుల అవినీతిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులను శనివారం మీడియా ముందు ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

# ఉపాధ్యాయులు ప్రయాణిస్తున్న తూఫాన్ వాహనం బోల్తా

## -ఇద్దరికి తీవ్ర గాయాలు, సురక్షితంగా బయటపడ్డ మరో 12 మంది

## -కోనాపురం గ్రామంవద్ద 42వ నంబర్ జాతీయ రహదారిలో ఘటన



కోనాపురంవద్ద అదుపుతప్పి బోల్తాపడిన ఉపాధ్యాయులు ప్రయాణిస్తున్న తుఫాన్ వాహనం

ఉరవకొండ, జూన్ 27 ప్రభాతవార్త



తీవ్రంగా గాయపడిన ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణ

మండల పరిధిలోని కోనాపురం గ్రామంవద్ద అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో శుక్రవారం ఉదయం ఉపాధ్యాయులు ప్రయాణిస్తున్న తూఫాన్ వాహనం బోల్తా పడగా అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు తీవ్రంగా గాయపడగా మరో 12 మంది సురక్షితంగా బయటపడ్డారు. కోనాపురం గ్రామం నుండి ట్రాక్టర్ ఒక్కసారిగా జాతీయ రహదారిపైకి రావడంతో దాన్ని తప్పించే క్రమంలోనే తూఫాన్ వాహనం అదుపుతప్పి ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. స్థానికులు, పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...విడపనకల్లు మండలం పాల్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న 13 మంది ఉపాధ్యాయులతోపాటు ఒక అటెండర్ జిల్లా కేంద్రం అనంతపురం నుండి ప్రతిరోజూ తాము ఏర్పాటు చేసుకున్న తూఫాన్ వాహనంలో పాఠశాలకు రాకపోకలు సాగిస్తున్నట్లు సమాచారం. ఈక్రమంలోనే శుక్రవారం కూడా రోజూ తరహాలో పాఠశాలకు వెళుతున్న క్రమంలో తూఫాన్ అదుపుతప్పి ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రమాదంలో లక్ష్మీనారాయణ అనే ఉపాధ్యాయుడితో మరో ఉపాధ్యాయుడు తీవ్రంగా గాయపడగా అటెండర్‌తోపాటు మరో 11 మంది ఉపాధ్యాయులు సురక్షింగా బయటపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న 108 అంబులెన్స్ తీవ్రంగా గాయపడిన ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణను ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఇక్కడ ప్రాథమిక చికిత్స అందించారు. ఘటనపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# ఇన్ పేషెంట్లు సైతం కిందకు వచ్చి ఇంజక్షన్లు వేయించుకోవాలా..?!

## -రోగులపట్ల నిర్లక్ష్యంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్య వేదిక ఆందోళన -సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఇన్ పేషెంట్ల ఆవేదన వీడియోలు



సిబ్బందిని ప్రశ్నిస్తున్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వేదిక కార్యదర్శి జంగం కుమార్‌స్వామి తదితరులు

ఉరవకొండ, జూన్ 27 ప్రభాతవార్త

తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన ఇన్ పేషెంట్లు సైతం ఆపసోపాలు పడి కిందకు వచ్చి ఇంజక్షన్లు వేయించుకోవాల్సి పరిస్థితి ఎందుకొచ్చిందని రోగుల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని నర్సులు, సిబ్బందిని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్ట ఐక్య వేదిక కార్యదర్శి జంగం కుమార్‌స్వామి నిలదీశారు. ఆసుపత్రిలో ఇన్ పేషెంట్లుగా చేరిన వృద్ధులు సైతం ఆపసోపాలు పడుతూ కిందకు వచ్చి ఇంజక్షన్లు వేయించుకొంటుండటాన్ని గమనించి ఆయన సిబ్బంది ప్రశ్నించారు. ఈ సందర్భంగా జంగం కుమార్‌స్వామి మాట్లాడుతూ పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో ఇన్‌పేషెంట్ల వార్డు మోదటి అంతస్తులో ఉందని ఇన్ పేషెంట్లకు వైద్యులు లేదా నర్సులు అక్కడికే వెళ్లి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఇంజక్షన్లు వేయాల్సి ఉంటుందని అయితే ఇక్కడ మాత్రం వయసు మీదపడిన 60, 70 సంవత్సరాల వయసుగల వృద్ధులు సైతం కిందకు వచ్చి ఇంజక్షన్లు వేయించుకోవాలని నిబంధనలు పెట్టి రోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. జిల్లా కలెక్టర్, అధికారులు వెంటనే స్పందించి విధులు, రోగులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా తాము ఇబ్బందులు పడుతూ ఇంజక్షన్లు వేయిచుకోవడానికి కిందకు రావాల్సి వస్తోందని పలువురు వృద్ధులు అవేదన వ్యక్తం చేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడం విశేషం. ఈ కార్యక్రమంలో నాయకులు సాకే సురేంద్ర, ఎంఆర్‌పీఎస్ మండల కార్యదర్శి మీనుగ రామాంజినేయులు, ఎంవిఎంఎస్ మీనుగ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

రామగిరి, జూన్ 27 ప్రభాతవార్త



పిల్లలు తల్లిదండ్రులతో మాట్లాడుతున్న కుంటిమద్ది రంగయ్య

కుంటిమద్ది పంచాయతీ నుద్దకుంటవల్లి తాండ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాలతో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నుద్దకుంటవల్లి తండాలో పిల్లలు, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సత్యసాయి జిల్లా హిందూపురం పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్య పాల్గొన్నారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, రాఘవేంద్రసార్ అలాగే అంగనవాడి టీచర్ సరస్వతి చైర్మన్ నాగరాజు నాయక్, గ్రామ పెద్దలు టిడిపి నాయకులు హాజరయ్యారు.

# సంఘాలు...నయా దందాలు...!

## నిబంధనలకు విరుద్దంగా పలు సంఘాలు ఏర్పాటు - విద్యార్థి వయసు దాటినా నాయకులుగా చెలామణి - ఇప్పటికే జిల్లా యంత్రాంగానికి పలు మార్లు ఫిర్యాదులు - కనీసం ఇప్పటికైనా స్పందించాలంటున్న కరస్పాండెంట్లు,వార్డెన్లు - నిజాయితీగా పోరాడే కొన్ని సంఘాలకు కూడా చెడ్డ పేరు వస్తున్న వైనం

అనంతపురం న్యూటౌన్, జూన్ 27 ప్రభాతవార్త

ఒకప్పుడు విద్యార్థి సంఘాలు విద్యార్థుల హక్కులు సాధించడంలో ఉద్యమస్థాయికి వెళ్లి అనేక ఉద్యమాలు నడిపారు. ఎన్నో ఫలాలు సాధించాయి. ఇంత బాధ్యతాయుతమైన పనులు చేయడంతో పాటు విద్యార్థుల పట్ల బాధ్యతగా పనిచేసేవారు. ప్రస్తుతం వీటికి భిన్నంగా సంఘాలు పనిచేస్తున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. క్రియాశీలత కూడా తగ్గిపో యింది. పెళ్లి అయ్యి, పిల్లలు ఉన్న వారు కూడా తాము విద్యార్థి సంఘాల నాయకులు అంటూ సంఘాల మాటున నయా దందాకు పాల్పడుతున్నారని పలు విద్యాసంస్థల యాజమాన్యాలు, పలు హాస్టల్స్ వార్డెన్లు, పలు శాఖల, ఉద్యోగులు, ఉన్నతాధికారులు ఆరోపిస్తున్నారు. రోజుకు ఒక కొత్త సంఘం పుట్టుకొస్తోంది. ఇలాంటి వాటిని నియంత్రించాల్సిన ఉన్నతాధికారులు ప్రశ్నిస్తే తమ మెడకొక్కడ చుట్టుకుంటుం దోనన్న భయంతో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. చందాలు చెల్లించలేదని సంఘాలు పెట్టే టార్చర్ భరించలేక లబోదిబోమంటున్నారు. ఈ విధంగా చేస్తున్న సంఘాల వల్ల విద్యార్థుల సమస్యలపై నిజాయితీగా పోరాడే కొన్ని సంఘాలకు కూడా చెడ్డ పేరు వస్తోందనడంలో ఎటువంటి సందేహం లేదు. 2025-26 నూతన విద్యా సంవత్సరం ఈనెల 12 నుండి ప్రారంభమైంది.పలు విద్యాసంస్థల యాజ మాన్యాలు, హాస్టల్స్ వార్డెన్లు నిబంధనలు పాటించడం లేదన్న కారణంతో పలు విద్యార్థి సంఘాలు ఉదయం ఆందోళన చేసి సాయంత్రం మామూళ్లు తీసుకుంటూ ఆ సమస్యలను గాలికి వదిలేస్తున్నారు. అలాగే ప్రభుత్వ హాస్టల్స్‌లో కూడా సమస్యలను తెలుసుకుని ఆందోళనలు చేస్తామని ఉన్నతాధికారులకు వినతి పత్రాలు ఇస్తామని, సంబంధిత వార్డెన్లను భయాందోళనలకు గురిచేస్తూ వారితో ఆఖరికి మామూళ్లు తీసుకుంటూ ఆ సమస్యలను అక్కడికక్కడే వదిలేస్తున్నారు. దీంతో సంఘాలు విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేయడం లేదని, కేవలం స్వార్థ ప్రయోజనాల కోసమే చేస్తున్నారని ప్రతి ఒక్కరూ బహిరంగంగానే విమర్శిస్తున్నారు. విద్యా సంస్థలు, ప్రభుత్వ హాస్టల్స్ ప్రారంభం రోజుల్లోనే ఆందోళనలు చేసి పక్షం రోజుల్లోనే సమస్యలను గాలికి వదిలేసి తిరిగి మళ్లీ కొత్త సమస్యలను వెతికి వాటిపై ఆందోళనలు చేసి వాటికి కూడా అందినకాడికి పుచ్చుకుని ఆ సమస్యను కూడా గాలికి వదిలేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినపడుతున్నాయి.

**సంఘాలు ఏర్పాటులో నిబంధనలు ఇవీ :** నిబంధనల ప్రకారంగా విద్యార్థులకు సౌకర్యాలు, సేవలను సంఘాలు అందించాలి. విద్యార్థులకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరి ంచే దిశగా పోరాటాలు చేయాలి. తోటి విద్యార్థులకు సమస్యలు లేకుండా చూడాలి. అయితే ప్రస్తుతం విద్యార్థుల సమస్యలపై పోరాటాలు జరగడం లేదనే ఆరోపణలు వున్నాయి. కేవలం డబ్బు డిమాండ్‌తోనే కొన్ని సంఘాలు నడుస్తున్నట్లు తెలుస్తోంది.

**సంఘాలు ఏర్పాటు ఇలా :** విద్యార్థి సంఘం నిర్మాణం కావాలంటే ఒక అధ్యక్షులు, ముగ్గురు ఉపాధ్యక్షులు, ఒక ప్రధాన కార్యదర్శి, ముగ్గురు కార్యదర్శులు, ఒక కోశాధికారి, 25 మంది కార్యవర్గ సభ్యులు గల రాష్ట్ర కార్యవర్గం ఉంటుంది. దీంతో పాటు ప్రతి జిల్లా, డివిజన్, మండల కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సభ్యులు అయ్యి ఉంటారు. ఇదే విధంగా పట్టణ, ఏరియా, మండల కమిటీ సభ్యులు, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఉంటారు. జిల్లాలో కూడా రాష్ట్రంలో ఉన్నట్లుగానే కార్యవర్గ సభ్యులు ఉంటారు.

**కొన్ని సంఘాలకు కానరాని కోశాధికారి :** జిల్లాలో కొనసాగుతున్న కొన్ని విద్యార్థి సంఘాల్లో కోశాధికారి పదవి మాత్రం ఎక్కడా కనపడదు. సంఘాల పేరుమీదుగా వసూళ్లు చేసే నిధులు, కార్యకలాపాల వివరాలను కోశాధికారి చూడాల్సి ఉంటుంది. ఈ పోస్టు లేకపోవడంతో చాలా అనుమానాలు వస్తున్నాయన్న పలువురు ఆరోపిస్తున్నారు.

**రోజుకు ఒక కొత్త సంఘం ఏర్పాటు :** జిల్లాలో రోజుకో కొత్త సంఘం పుట్టుకొస్తుంది. ఐదు, పది మంది సభ్యులు ఉంటే ఒక రాష్ట్ర విద్యార్థి సంఘం అవతరిస్తోంది. అందులో ఇద్దరు రాష్ట్ర కార్యవర్గంలో, మరో ఇద్దరు జిల్లా కార్యవర్గంలో ప్రధాన పాత్ర పోషిస్తారు. ఇటువంటి సంఘాలు కేవలం జిల్లా కేంద్రంలోనూ, మండల కేంద్రాల్లోనూ కనిపిస్తాయి. మరే ఇతర మండలాల్లో వీరికి సభ్యులు ఉండరు. ఇదే పేరుమీద మరొక్కటి, రెండు జిల్లాల్లో మరొ పది మంది సభ్యులు ఉంటారు. 20 మంది సభ్యుల ఉంటే చాలు ఒక రాష్ట్ర విద్యార్థి సంఘంగా ఏర్పడి, చక్కగా విద్యాసంస్థలు, ప్రభుత్వ హాస్టల్స్ నుంచి డబ్బు వసూళ్లు చేసుకోవచ్చనే ధోరణితో కొనసాగుతోంది. అలాగే విద్యార్థి సంఘాలు ఐటిఐ. ఓపెన్‌స్కూల్స్‌లో కూడా భారీగా డబ్బులు వసూళ్లు చేస్తుంటారన్న ఆరోపణలు ఉన్నాయి.



**విద్యాసంస్థలు, హాస్టల్స్ లోని లోపాలే కారణమా? :** జిల్లాలో సగానికి పైగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాలు ఉండవు. విద్యాసంస్థల్లో ప్రభుత్వం పొందుపర్చిన ఒక్క నిబంధన ఉండదు. అలాగే హాస్టల్స్‌కు గత కొన్నేళ్లుగా మెయింటినెన్స్ గ్రాంట్ రాక వార్డన్లే స్వయంగా లైట్లు,ఫ్యాన్లు, మరుగుదొడ్లు శుభ్రం, తదితర చిన్న చిన్న సమస్యలను పరిష్కరించుకుంటు న్నారు. అయినా కూడా అక్కడ క్కడ సమస్యలు ఉంటున్నాయి. ఇదే విద్యార్థి సంఘాలు ఒక అస్త్రంగా మారింది. విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రభుత్వ హాస్టల్స్ వార్డెన్లు డబ్బులు ఇవ్వకుంటే సంబంధిత విద్యాసంస్థ, వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని ధర్నాలు చేస్తారు. ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేస్తారు. డిమాండ్ చేసే డబ్బు ఇచ్చేంత వరకు వివిధ కోణాల్లో నిరసనలు, ఆందోళనలు చేస్తారు. వారికి రావాల్సినవి చేతికి అందితే ఆందోళనలు విరమిస్తారనే ఆరోపణలు బలంగా వినపడుతున్నాయి.

**పట్టించుకోని జిల్లా యంత్రాంగం :** కొత్తగా పుట్టుకొస్తున్న విద్యార్థి సంఘాలతో పాటు మరికొన్ని సంఘాల నాయకులు వివిధ విద్యాసంస్థలను వేధించడం, అధిక మొత్తాల్లో వసూళ్లు చేసినప్పటికీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. తమకు ఫిర్యాదు వస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు. అయితే ఫిర్యాదు చేస్తే విద్యార్థి సంఘాలు మరింతగా రెచ్చిపోయి తమ విద్యాసంస్థలు, ప్రభుత్వ హాస్టల్స్ పైనే దాడులు నిర్వహిస్తారని భావిస్తున్నారు. దీంతో విద్యార్థి సంఘాల ఆగడాలకు అంతులేకుండా పోతుంది. అయితే కొన్ని జిల్లాల్లో పోలీసులు చొరవ తీసుకుని సంఘాలకు డబ్బులు ఇవ్వొద్దని పోలీసులు హెచ్చరిక జారీ చేస్తున్నట్లు సమాచారం. అయితే ఉమ్మడి అనంతపురం జిల్లాలో కూడా ఇటువంటిది జరిగితే ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు, ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లకు ఊరట లభిస్తుంది.

**విద్యార్థి సమస్యలపై తూతూమంత్రంగా స్పందన :** విద్యార్థుల సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాల్సిన సంఘాలు, విద్యార్థుల సమస్యలపై స్పందించిన దాఖలాలు అంతంతే అని చెప్పవచ్చు. రాజకీయ నాయకుల మాదిరి ప్రవర్తిస్తుంటారన్న ఆరోపణలు ఉన్నాయి. పత్రికల్లో పలాన అధికారి అవినీతికి పాల్పడారన్న వార్త ప్రచురణ అయితే అదే రోజు సంబంధిత అధికారితో చర్చలు జరుపుతారని, ఆ అధికారి స్పందించకుంటే ఆయా కార్యాలయాల్లో దర్నాలు, నిరసనలు చేస్తారు. అప్పటికీ స్పందించకుంటే అవినీతి అధికారి, ఉద్యోగి సస్పెండ్ చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తారనే విమర్శలు ఉన్నాయి. ఇక నుంచి అయినా అలాంటి విద్యార్థి సంఘాలు స్వార్థం కోసం కాకుండా విద్యార్థుల సమస్యలపై ఆందోళనలు చేసి ఆ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు పోరాడితే ముందు ముందుకు వచ్చే విద్యార్థి సంఘాల నాయకులు కూడా స్వార్థం లేని నాయకుడిని ఆదర్శంగా తీసుకుని పోరాటాలు చేస్తారు. అందుకని ఒక నుంచి సంఘాల మాటున దందాలు మానుకొని భవిష్యత్తు తరానికి ఆదర్శంగా నిలవాలని పలు శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజలు కోరుతున్నారు.

**జిల్లా యంత్రాంగం స్పందించాలని వేడుకోలు :** విద్యార్థి సంఘాలు అధికారులు, ఉద్యోగులపై అనవసరమైన, అవాస్తవమైన ఆరోపణలు చేస్తూ, వాటిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తామని, ధర్నాలు, ఆందోళనలు చేస్తామని బెదిరిస్తుండటంతో అంతే కాకుండా పలు శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు ఆనారోగ్యానికి గురవుతున్నారు. ఈ విషయాలు భయటకు చెప్పుకోలే లోలోపలే కృంగిపోతున్నారు. ఇప్పటికే విద్యార్థి సంఘాల అక్రమ దందాలపై పలు మార్లు విద్యాసంస్థల కరస్పాండెంట్లు, ఆయా హాస్టల్స్ వార్డెన్లు జిల్లా యంత్రాంగానికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కనీసం ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి, ఉన్నతాధికారులు, ఉద్యోగులకు అండగా నిలవాలని పలు శాఖల జిల్లా ఉన్నతాధికారులు, ఉద్యోగులు వేడుకుంటున్నారు.

# తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించాలి

## - అవసరమైన చోట్ల సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి - జిల్లా ఎస్‌పి పి.జగదీష్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 27 ప్రభాతవార్త

తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పి పి.జగదీష్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా రోడ్డు భద్రతా సమావేశాన్ని జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా రెవెన్యూ అధికారి మలోలతో కలసి జిల్లా ఎస్పి పి.జగదీష్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ జిల్లాలో తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను సంబంధిత శాఖాధికారులు పరిశీలించి ఎందువల్ల అక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాలకు గల కారణాలు తెలుసుకో వాలని, అక్కడ సీసీ కెమెరాలు, స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులను ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఆటోలు, వాహనాలు ఓవర్ లోడింగ్‌తో వెళ్లకుండా అవగాహన కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. నేషనల్ హైవే, ఎన్‌హెచ్ రోడ్ల సంబంధించి పెండింగ్‌లో వున్న పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్ డ్రైవింగ్ అతివేగంగా వెళ్లే వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. 2025 మే 1 నుండి జూన్ 24, 2025 వరకు, హెల్మెట్ ధరించకుండా డ్రైవింగ్ చేసే వారిపై 544 కేసులు, మొబైల్ ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేసే వారిపై 749 కేసులు, డ్రైవింగ్ లైన్స్ , వాహనానికి సంబంధించి ఆర్‌సి పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై 13, 892 కేసులు, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై 28 2, మొత్తం 19,9 82 కేసులను మోటార్ వాహన చట్ట ప్రకారంగా కేసులు బుక్ చేసి వారి నుండి 56,96,885 రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. పట్టణంలో 206 సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ తెలిపారు. పట్టణ పరిధిలో 42 నేషనల్ హైవే సంబం ధించి సప్తగిరి సర్కిల్, సూర్య నగర్ సర్కిల్ వద్ద రోడ్డు పనులు పూర్తి చేయడం జరిగిందని సంబంధిత శాఖ అధికారి వివరించారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బి ఎస్ఇ రాజగో పాల్, డిటిసి వీర్రాజు, పిడి నేషనల్ హైవే తరుణ్, ఎస్ఇ పంచాయతీరాజ్ జహీర్ అస్లాం, ఆర్ఎం ఏపిఎస్ఆర్టీసి సుమంత్, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న జిల్లా ఎస్‌పి జగదీష్

# అవగాహన, ఆచరణ ఉంటే మలేరియా దూరం

## జిల్లా మలేరియా అధికారి ఓబులు

అనంతపురం వైద్యం జూన్ 27 ప్రభాతవార్త

అవగాహన ఆచరణ ఉంటేనే మలేరియాకు దూరంగా ఉండగలమని జిల్లా మలేరియా అధికారి ఓబులు సూచించారు మలేరియా మాస ఉత్సవాలలో భాగంగా అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని రహమత్ ఎం సి యు పి పాఠశాలను సందర్శించి విద్యార్థినీ విద్యార్థులతో సీజనల్ వ్యాధుల గురించి ముఖ్యంగా మలేరియా వ్యాధిని గురించి అవగాహన కల్పించారు. మలేరియా జ్వరం ఆడ అనాఫిలస్ దోమ కాటు వలన సంక్రమిస్తుందని ఈ దోమలు మనము ఇంటి పరిసరాలలో నిలువ చేసుకునే మంచినీటిలో వృద్ధి చెందుతాయని అవి వృద్ధి చెందకుండా ఉండాలంటే ఇంటి లోపల ఇంటి చుట్టూ ఉండే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ని ల్వ ఉంచుకునే నీటి వనరులను వారానికి ఒకసారి శుభ్ర పరచుకొని తగిన మూతలు పెట్టుకోవడం లేదా ఆ నీటి వనరులను వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచడం చేయాలని తద్వారా దోమలకు గుడ్లు పెట్టే అవకాశం తగ్గుతుందని తెలియ జేశారు అంతేకాకుండా ఇంటిముందు మురికి కాలువల యందు నీరు నిల్వ ఉండకుండా పారుదల ఉండే విధంగా చూసుకోవాలని, ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలలో తాగి పడేసిన కొబ్బరి బొండాలు,పాత టైర్లు, పాత డబ్బాలు, పనికిరాని ప్లాస్టిక్ వస్తువులు లేకుండా శుభ్రంగా ఉంచుకొనుట వలన దోమలు వృద్ధి చెందవని తెలిపారు. అదేవిధంగా బయట నుంచి వచ్చిన దోమలు ఇంటిలోనికి ప్రవేశించకుండా సాయంకాలం వేళలలో ఇంటి తలుపులు మూసి ఉంచాలని, కిటికీలకు మెస్ బిగించుకోవాలని, నిద్రించే సమయంలో శరీరాన్ని పూర్తిగా కప్పిఉంచే విధంగా బట్టలు ధరించాలని, మరి ముఖ్యంగా దోమ తెరలు వాడాలని విద్యార్థులకు సూచించారు. వీటిని మీరు ఆచరిస్తూ మీ ఇంటిలోని వారికి, ఇరుగుపొరుగు వారికి, స్నేహితులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు శాంసన్ కుమార్, మంజువాణి, మలేరియా సబ్ యూనిట్ అధికారులు అబ్దుల్ మునాఫ్, మద్దయ్య, సూపర్ వైసోర్లు నూర్ బాషా, శ్రీధర్, హెల్త్ అసిస్టెంట్ రాజేంద్ర ప్రసాద్, వార్డు సచివాలయ ఆరోగ్య కార్యదర్శి జానకమ్మ, ఆశ కార్యకర్త పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా మలేరియా అధికారి ఓబులు

# ఫీజుల దోపిడీని అరికట్టాలి - విద్యార్థి జేఏసీ నేత అమర్ యాదవ్

అనంతపురం న్యూటౌన్, జూన్ 27 ప్రభాతవార్త

కరువు జిల్లాలో కార్పొరేట్, ప్రైవేట్ ఇంటర్ జూనియర్ కాలేజీ విద్యా సంస్థల్లో 50శాతం ఫీజు తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ నేతలు ఆర్ఐఓ ఏవో సురేఖకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ మాట్లాడుతూ.. దేశంలోనే అత్యంత వెనుకబడిన జిల్లా అనంతపురం జిల్లా అలాంటి జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ విద్యార్థులు తల్లిదండ్రులను దోచుకుంటున్నారని ఆరోపించారు. అలాంటి విద్యా సంస్థలైన నారాయణ, శ్రీ చైతన్య, నలంద, మాంటిసోరి, కాంటినెంటల్, ఎస్సార్ జూనియర్ కళాశాలు, ప్రైవేట్ విద్యా సంస్థలైన తేజ, వివేకానంద, ఎస్ఎల్ఎన్ఎస్, సివి రామన్, గ్లోబల్, ఎన్ఆర్ఐ, ఎస్వి జూనియర్ కళాశా లలో ప్రభుత్వ జీఓ నిబంధన వ్యతిరేకంగా జూనియర్ కాలేజీల విద్యాసంస్థలలో పాఠ్యపుస్తకాలు 12 వేల నుంచి 19 వేల రూపాయల వరకు, యూనిఫామ్ 6000 రూపాయలకు, మెటీరియల్ 6800 వరకు వసూలు చేస్తున్నారని ఆరోపిం చారు. ప్రభుత్వ జీవోల ప్రకారం ఏ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు కాలేజీలలో కానీ స్కూల్లో గాని విద్యార్థులకు సంబంధి ంచినటువంటి వస్తువులు గాని, పుస్తకాలు గానీ ఇతర వస్తువులు నమ్మకూడదు. విద్యార్థి సంఘాలు అనేక సార్లుగా ఆర్ఐఓకి విన్నవించి నా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. మేము వినపత్రం ఇవ్వడానికి వస్తే మాకు మర్యాద ఇవ్వకుండా కార్యాలయానికి రాకుండా మా మనోభావాలు దెబ్బతీశారని ఆ వేదన వ్యక్తం చేశారు. ఏఓ సురేఖ స్పందిస్తూ..ఏవైతే జూనియర్ కళాశాలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పనిచే స్తున్నాయో అలాంటి విద్యా సంస్థలను సీజ్ చేస్తామని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో స్టూడెంట్ జేఏసీ నేతలు రాజేష్, మండ్లే విజయ్, పోరాడి నరేష్, సాయి, మురళి, ప్రేమానందన్ తదితరులు పాల్గొన్నారు.



ఏఓ సురేఖకు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘం జేఏసి నేతలు

# 1975లో విధించిన ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యయనం

## - అఖిల భారతీయ విద్యార్థి పరిషత్

అనంతపురం న్యూటౌన్, జూన్ 27 ప్రభాతవార్త

1975వ సంవత్సరంలో భారతదేశంలో జాతీయ భావజాలాన్ని, దేశభక్తిని అణిచివేయడం కోసం కాంగ్రెస్ సర్కార్, ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ (చీకటి రోజులు) జూన్ 25 వ తేదీకి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా అనంతపురం నగరంలోని శ్రీసత్యసాయి ఆర్ట్స్ అండ్ సైన్స్ మహిళ జూనియర్ కళాశాలలో ఎబివిపి ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎబివిపి రాష్ట్ర సంఘటన కార్యదర్శి సుమన్ మాట్లా డుతూ.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ కుటుంబ పాలనకు పట్టం పట్టేలా కేవలం అధికార దాహం కోసం యావత్ దేశాన్ని మొత్తం ఇబ్బందులలోకి నెట్టినటువంటి సంఘటన ఎమర్జెన్సీ అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్ఎస్ఎస్ అనంతపురం విభాగ్ కార్యవాహ జగదీశ్వర్ ప్రసాద్ మాట్లా డుతూ..ఎమర్జెన్సీ లాంటి చీకటి రోజులు తిరిగి ఈ దేశంలో పునరావృతం కాకుండా విద్యార్థులను, సమాజాన్ని చైతన్యవంతులను చేయాలని ప్రతి ఒక్క విద్యార్థి దేశం కోసం పనిచే యాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అనంతపురం నగరంలో ఎమర్జెన్సీ సమయంలో జైలు జీవితాన్ని గడిపిన పరుచూరి రమేష్ వారి యొక్క అనుభవాన్ని, సంఘట నలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి దశలోనే ఎమర్జెన్సీని వ్యతిరేకించి కారాగారానికి వెళ్లిన పరిచూర్ రమేష్‌ని సన్మానించారు. కార్యక్రమంలో ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అఖిల్ కుమార్ రెడ్డి, నాయకులు గణేష్, భరత్ రెడ్డి, దివాకర్ నాయక్, హరి, కుమార్ కళా శాల విద్యార్థులు అధ్యాపక, అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎబివిపి రాష్ట్ర సంఘటన కార్యదర్శి సుమన్

# ఈ ఆదివారం జీ తెలుగు అందిస్తున్న సూపర్ హిట్ సినిమా " తండేల్ "

అనంతపురం కల్చరల్, జూన్ 27 ప్రభాతవార్త

వారం వారం సరికొత్త సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమాతో మీ ముందుకు రానుంది. థియేటర్లో ప్రేక్షకులను ఆకట్టుకున్న సూపర్ హిట్ మూవీ తండేల్‌ని ఈ వారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా అందిస్తోంది. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా నటించిన చక్కని ప్రేమకథ తండేల్ ఈ ఆదివారం (జూన్ 29) సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో మాత్రమే. చందూ మొండేటి దర్శకత్వంలో బన్నీవాసు నిర్మించిన తండేల్ సినిమా ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై రూపొందింది.

ఈ సినిమా 2018లో శ్రీకాకుళం చేపల వేటగాళ్ల జీవితాల్లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కింది. మనసుని హత్తుకునే ప్రేమకథతోపాటు యాక్షన్, దేశభక్తి నేపథ్యంలో రూపొందింది. అంతేకాదు, జీ తెలుగు తన ప్రేక్షకులకు అదిరిపోయే బహుమతులు గెలుచుకునే అవకాశం కల్పిస్తోంది. తండేల్ మూవీ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ సందర్భంగా రేడి యో సిటీతో కలిసి జీ తెలుగురేడియో సిటీ తండేల్ కాంటెస్ట్‌ని రన్ చేయబోతోంది. శ్రోతలు ఈ కాంటెస్ట్‌లో పాల్గొనాలంటే సాయంత్రం జూన్ 24 నుండి 28 వరకు సాయంత్రం 7 నుంచి 8 గంటల సమయంలో రేడియో సిటీలో తండేల్ సినిమా గురించి ఆర్జే అడిగే ప్రశ్నలకు 95860 60601 వాట్సాప్ ద్వారా సమాధానాలు పంపి ంచాలి. ఈ కాంటెస్ట్‌లో గెలుపొందిన విజేత లను జూన్ 29న సాయంత్రం 6 గంటల నుంచి తండేల్ సినిమా ప్రసార సమయంలో ప్రకటిస్తారు. ఇంకెందుకు ఆలస్యం.. మీరూ పోటీలో పాల్గొనండి, అదిరిపోయే బహుమతులు గెలుచుకోండి!




తండేల్ పోస్టర్

# వెబ్‌సైట్‌లో టిసిసి పరీక్షల ఫలితాలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 27 ప్రభాతవార్త

టిసిసి-ఫిబ్రవరి 2025లో నిర్వహించిన టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షల ఫలితాలు జూన్19 నుంచి పరీక్షలు ఫలి తాలు వెబ్ సైట్‌లో అందుబాటులో ఉన్నాయని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ప్రభుత్వ పరీక్షల సహాయ కమి షనర్ తెలిపారు. కావున డ్రాయింగ్, హ్యాండ్‌లూమ్, వీవింగ్, టైలరింగ్, ఎంబ్రయిడ రీలో లోయర్, హయ్యర్ గ్రేడ్‌లలో రాసిన అభ్యర్థులు పరీక్షల ఫలితాలును వుబ్‌సైట్ ద్వారా మార్కుల మెమో రాండంను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని జిల్లా విద్యాశాఖాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

# నూతన సీఎస్డీటీని కలిసిన రేషన్ డీలర్లు

కూడేరు, జూన్ 27 ప్రభాతవార్త

మండల తహసీల్దార్ కార్యాలయంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ శాంతకుమారిని మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం తరుపున మర్యాద పూర్వకంగా డీలర్ల సంఘం మండల అధ్యక్షులు ఎంఎంహళ్లి రాజు ఆధ్వర్యంలో ఆమెను కలిసి శాలువాలు పూలబొకేలతో సన్మానించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం అధ్యక్షులు ఎంఎంహళ్లి రాజు, ఇప్పేరు శివ, అంతరగంగ చంద్రన్న, కరుట్లపల్లి సిద్దారెడ్డి, చోళసముద్రం రాజేష్, కడదరకుంట హనుమంతరాయుడు, కమ్మూరు ఎర్రిస్వామి, కూడేరు శివానాయక్, కొర్రకోడు సూరి, చిత్రాంజి, ఉదిరిపికొండ రమేష్, మరుట్ల గోవిందరాజులు, టీడీపీ నాయకులు మరుట్ల రవి తదితరులు పాల్గొన్నారు.



నూతన సిఎస్‌డిటికి స్వాగతం పలుకుతున్న రేషన్ డీలర్లు

# వైఎస్ఆర్‌సిపి మహిళా విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బండి లలితా కళ్యాణి

శింగనమల, జూన్ 27 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి మహిళా విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండల పరిధి లోని చిన్నజలాలపురం గ్రామానికి చెందిన బండి లలితా కళ్యాణి ఎంపిక య్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. తనకు ఈ అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌సిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి ఎన్ఆర్ఐ వింగ్ కోఆర్డినేటర్ ఆలూరి సాంబశివారెడ్డికి, నియోజకవర్గ సమన్వయ కర్త డా సాకే శైలజానాథ్‌కి ధన్యవాదాలు తెలిపారు. వైఎస్ఆర్‌సిపి బలోపేతానికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.



బండి లలితా కళ్యాణి

# వైఎస్ఆర్‌సిపి జిల్లా ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీగా ఎం.రవికుమార్‌నాయక్

శింగనమల, జూన్ 27 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి వైఎస్ఆర్‌సిపి జిల్లా ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీగా మండల పరిధిలోని నాగలగుడ్డం తాండా గ్రామానికి చెందిన ఎం.రవికుమార్‌నాయక్‌ను ఆ పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా రవికుమార్‌నాయక్ మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశం కల్పించిన వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి, ఎన్ఆర్ఐ వింగ్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డికి నియోజకవర్గ సమన్వయ కర్త సాకే శైలజానాథ్‌కు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.



రవికుమార్‌నాయక్

# ఎస్ఎస్‌బిఎన్ విద్యార్థినికి ఎపిపిజిసెట్-2025లో మొదటి ర్యాంకు

అనంతపురం న్యూటౌన్, జూన్ 27 ప్రభాతవార్త

అనంతపురంలోని స్థానిక శ్రీసాయిబాబా నేషనల్ డిగ్రీ కళాశాలలో బిఎస్సీ, బిజడ్సి పూర్తి చేసిన బి.సింధుప్రియ ఎపిపిజిసెట్-2025 జంతుశాస్త్ర విభాగంలో మొదటి ర్యాంకు సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.సరిత తెలియచేసారు. ఈ సందర్భంగా విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపాల్, యాజమాన్య సభ్యులు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.



విద్యార్థినిని అభినందిస్తున్న కళాశాల అధ్యాపకులు

# ఉదరిపికొండ గ్రామంలో ఎమ్మార్పిఎస్ నూతన కమిటీ ఏర్పాటు

కూడేరు, జూన్ 27 ప్రభాత వార్త

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ డాక్టర్ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కూడేరు మండలంలోని ప్రతి గ్రామం లోనూ ఎమ్మార్పిఎస్ నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా సీనియర్ నాయకులు జిల్లా అధ్యక్షులు హరి గోపాల్ మాదిగ, రాష్ట్ర ఇంచార్జ్ సీనియర్ నాయకుడు సుబ్బారావు మాదిగ, జిల్లా నాయకులు రాజు మాదిగ, రామాంజనేయులు, హరిజన భీమన్న చాపరాల రామాంజనేయులు అను వీరి ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేయడం జరిగినది.అధ్యక్షులుగా రవికుమార్, ఉపాధ్యక్షులుగా వీరాంజనేయ, ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి, కార్యదర్శి దేవా, కార్యవర్గ సభ్యులు ఎం అనిల్ కుమార్, సిద్దార్థ్, సన్నప్ప, ఆట ఓబులేసు, ఎం రవికుమార్, వేణు, రాజేష్, కార్తీక్, మహేంద్ర, విశ్వనాథ్, సంతోష్ వీరిని ఎన్నుకోవడం జరిగింది.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనరుగా గువ్వల శ్రీకాంతురెడ్డి

బుక్కరాయసముద్రం జూన్ 27 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనరుగా గువ్వల శ్రీకాంతురెడ్డి ని నియమించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్‌రెడ్డి నియామక ఉత్తర్వులు అందజేశారు. అనంతరం గువ్వల శ్రీకాంతురెడ్డి మాట్ల డుతూ మండలంలో వైకాపా అభివృద్ధికి కృషిచేస్తా మన్నారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు కష్టసు ఖాలలో అండగా ఉంటామన్నారు.నాకు ఈ పదవి రావడానికి కృషిచేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి,జిల్లా అధ్యక్షులు అనంతవెం కటరామిరెడ్డి, శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ కు కృతజ్ఞతలు తెలిపారు.



గువ్వల శ్రీకాంతురెడ్డి

# సామూహిక సెలవులపై పంచాయితీ కార్యదర్శిలు



ఎంపిడిఓకు లేఖను అందజేస్తున్న పంచాయితీ కార్యదర్శిలు

శింగనమల, జూన్ 27 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా పని చేస్తున్న పంచాయితీ కార్యదర్శిల ందరూ శుక్రవారం జిల్లా పంచాయితీ కార్యదర్శిల సంఘం వారి ఆదేశాల మేరకు శనివారం సామూహిక సెలవుపై వెళ్తున్నట్లు ఎంపిడిఓ భాస్కర్‌కు లేఖను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి శనివారం జిల్లా కలెక్టర్‌కు తెలియజేయడానికి సామూహికంగా సెలవుపై వెళ్తున్నందున తమకు సెలవును మంజూరు చేయాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శిలు నరసింహారెడ్డి, లీలారాణి, వినతికుమారి, అరుణకుమారి, నాగార్జున, లక్ష్మినారాయణరెడ్డి, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసుశాఖకు అత్యాధునిక టెక్నాలజీ కల్గిన 22 నూతన టూవీలర్లు - ప్రారంభించిన జిల్లా ఎస్‌పి పి.జగదీష్



సిబ్బందికి యూనిఫాం అం దచేస్తున్న జిల్లా ఎస్‌పి జగదీష్



నూతన టూవీలర్లు

అనంతపురం కలెక్టరేట్, జూన్ 27 ప్రభాతవార్త

జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో శుక్రవారం పూజలు అనంతరం నూతన టూవీలర్లను జిల్లా ఎస్‌పి జగదీష్ ప్రారంభించారు. ఇందులో 20 టివిఎస్ అపాచీలు, రెండు రాయల్ ఎన్ఫీల్డ్ టూవీలర్లు వున్నాయి. వీటితో ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిన బాధ్యత పోలీసులపై వుందన్నారు. వీటిని డ్రైవ్ చేసే సిబ్బందికి హెల్మెట్‌తో పాటు ప్రతీ టూవీలర్‌కు జి.పి.ఎస్ సిస్టం, సైరన్, నైట్ విజన్ లైట్స్, ప్రజల్ని అప్రమత్తం చేస్తూ ట్రాఫిక్ క్లియరెన్స్‌కు ఉపయోగపడే మైకులను అమర్చారు. శాంతిభద్రతల సమస్యలు లేదా అవాంఛనీయ ఘటనలు తలెత్తినప్పుడు ట్రాఫిక్ స్తంభించిన సమయాల్లో క్లియర్ చేయడానికి ఈ టూవీలర్ల ద్వారా వేగంగా చేరుకుని పరిస్థితులను అదుపు చేయడానికి ఇవి బాగా దోహదపడుతాయన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మున్సిపల్ పట్టణాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు ఉపయోగపడే 22 నూతన అత్యాధునిక టూవీలర్లను జిల్లా పోలీసుశాఖకు అందజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిజిపి హరీష్‌కుమార్‌గుప్తాకు జిల్లా ఎస్‌పి జగదీష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా స్పెషల్ పార్టీ సిబ్బందికి యూనిఫాం, పి.టి డ్రెస్ జిల్లా ఎస్‌పి చేతుల మీదుగా అందచేశారు. ఆర్ఐ బాబు, ఆర్ఎస్ఐ రమేష్‌నాయక్‌లతో పాటు దాదాపు 50 మంది సిబ్బంది అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్‌పి ఇలియాస్ బాషా, అనంతపురం అర్బన్ డిఎస్‌పి శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్‌పి నీలకంఠేశ్వరరెడ్డి, సిఐ లు క్రాంతికుమార్, వెంకటేష్‌నాయక్, ఆర్ఐలు పవన్‌కుమార్, మధు, బాబు, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, ఆర్ఎస్ఐలు జాఫర్, రమేష్‌నాయక్, ట్రాఫిక్, ఏఆర్, స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, KONDAMEEDARAYUDU HOTTUR (old name) S/o KONDANNA HOTUR residing at 17/1/51-A, Venugopal Nagar, Ananthapuramu, 515001, A.P. Changing my name from KONDAMEEDARAYUDU HOTTUR (old name) to KONDAMEEDA RAYUDU HOTUR (new name). Hence forth, I am being KONDAMEEDA RAYUDU HOTUR for all transactions

## వేరుశనగ, కంది సాగు చేస్తున్న రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వండి

**- వ్యవసాయ శాఖ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం - సొంత వ్యవసాయ క్షేత్రంలో కంది విత్తన సాగు - బీర, మొక్కజొన్న పంటల సాగును పరిశీలించిన ఎమ్మెల్యే..**





సొంత వ్యవసాయ క్షేత్రంలో కంది విత్తనాలు సాగును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత దృశ్యాలు

రామగిరి, జూన్ 27 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ, కంది పంటలు సాగు చేస్తున్న రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇవ్వాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఇవాళ రామగిరి మండలం వెంకటాపురం సమీపంలోని తన సొంత వ్యవసాయ క్షేత్రంలో కంది పంట సాగును ఆమె ప్రారంభించారు. ఉదయం నుంచి తన వ్యవసాయ క్షేత్రంలో గడిపారు. వేరుశనగతో పాటు కంది పంట సాగు చేయడం ఆనవాయితీగా వస్తున్న నేపథ్యంలో. .రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయ పడ్డారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ పంటలు సాగును పరిశీలించాలన్నారు. ఎప్పటకప్పుడు ఏ పంటలు, ఏ విధంగా సాగు చేసుకోవాలన్నది రైతులకు తెలియజేయాలన్నారు. వర్షాలు వస్తున్న సమయం, నేల తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని ఎప్పుడు విత్తనం వేయాలి, ఏ రకమైన ఎరువులు వాడాలి వంటి వాటి మీద సూచనలు ఇవ్వాలన్నారు. తన వ్యవసాయ క్షేత్రం పక్కనే రైతు ముత్యాలప్ప సాగు చేసిన బీర, మొక్కజొన్న తదితర పంటలను పరిశీలించారు. ఎంత మేర పంట సాగు చేశారు, దిగుబడి ఎలా ఉంది, గిట్టుబాటు ధరలు ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. గతంలో వ్యవసాయం వేరుగా ఉండేదని, ఇప్పుడు మారిన పరిస్థితులకు అనుగుణంగా రైతులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- మన ఇంటికి మన ఎమ్మెల్యే కార్యక్రమంలో కందికుంట వెంకట ప్రసాద్**

కదిరి, జూన్ 27 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 20వ వార్డులోని పలు వీధుల్లో మన ఇంటికి మన ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏడాది పాలనలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిపై పూర్తి స్థాయి లో వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. గత వైసిపి పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయిపో యాయని, పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడు తున్నామని అందులో భాగంగా నే ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నామని, తల్లి కి వందనం, ఉచిత గ్యాస్ సిలెండర్లు, తదితర పథకాలు అమలు చేస్తున్నామని, త్వరలో మరిన్ని సంక్షేమ పథకాలు అన్నదాత సుఖీభవ, మహి ళలకు ఉచిత బస్సు తోపాటు అభివృద్ధి కార్యక్రమాలు చేప డుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌ప ర్సన్ దిల్షాదున్నీసా బాహుద్దీన్, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, మాజీ మహిళ కమిషన్ సభ్యులు పర్వీన్ భాను, కౌన్సిలర్లు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కందికుంట

## నియోజకవర్గ సంస్థాగత నూతన కమిటీల ఎంపిక

**- పరిశీలకుల సమక్షంలో కమిటీలను ప్రకటించిన ఎమ్మెల్యే**

గుంతకల్లు, జూన్ 27 ప్రభాతవార్త

నియోజకవర్గం సంస్థాగత నూతన కమిటీలను పరిశీలకులు టి.తిమ్మయ్య చౌదరి, పర్వీన్‌భాను, కొండాపురం కేశవరెడ్డి, పర్వతనేని శ్రీధర్‌బాబుల సమక్షంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రకటించారు. గుంతకల్లు పట్టణ అధ్యక్షుడిగా బోయ గుణశేఖర్ (ముక్కన్నగారి గుణశేఖర్), మండల అధ్యక్షుడిగా బండారు రామన్న చౌదరి, గుత్తి పట్టణ అధ్యక్షుడిగా ఎంకె చౌదరి, మండల అధ్యక్షుడిగా ఎస్. బద్రివలి, పామిడి పట్టణ అధ్యక్షుడిగా బొమ్మ మోహన్‌కృష్ణ, మండల అధ్యక్షుడిగా పి.సురేష్‌రెడ్డిలు ఎంపికయ్యారు. అలాగే గుంతకల్లు పట్టణ ప్రధాన కార్యదర్శిగా పజులూరు రెహమాన్, మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్.శోభన్‌బాబు, గుత్తి పట్టణ ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శిగా పల్లా సాంబశివయ్య, పామిడి పట్టణ ప్రధాన కార్య దర్శిగా రాము, మండల ప్రధాన కార్యదర్శిగా పి.రామాంజీనాయక్‌లు ఏకగ్రీ వంగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులాలకు అతీ తంగా కమిటీలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. పదవుల పట్ల ఎవరు అసంతృప్తి చెందడం లేదని, కష్టపడిన వారికే పదవులు దక్కుతాయని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరవే స్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నుకో బడిన పట్టణ, మండల అధ్యక్షులు పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. గత పది రోజులుగా కసరత్తు చేసి తుది జాబితా తయారు చేసిన పరిశీలకులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.



పరిశీలకుల సమక్షంలో నూతన కమిటీలను ప్రకటిస్తున్న ఎమ్మెల్యే

## సీపీడబ్ల్యూ స్కీమ్‌లో శరవేగంగా మైక్రో ఫిల్టర్స్ ఏర్పాటు పనులు..!

**-ఉరవకొండ, మరో 7 గ్రామాలకు శుద్ధమైన తాగునీటిని అందించేందుకు చర్యలు**

**-రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతో శరవేగంగా పనులు**



నింబగల్లు సీపీడబ్ల్యూ స్కీమ్‌వద్ద రాపిడ్ స్యాండ్ వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేయడానికి నిర్మించిన కట్టడాలు



నూతన రాపిడ్ స్యాండ్ వాటర్ ఫిల్టర్లు



రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జూన్ 27 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంతోపాటు మరో 7 గ్రామాలకు శుద్ధమైన తాగునీటిని అందించే సీపీడబ్ల్యూ స్కీమ్‌లో మైక్రో ఫిల్టర్ బెడ్ల ఏర్పాటు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం స్కీమ్‌లో ఉన్న 5 స్లో స్యాండ్ ఫిల్టర్ బెడ్లు పూర్తిగా పాడైపోవంతో నీటి శుద్ధి సరిగ్గా జరుగక ప్రజలకు అరకొరగా శుద్ధి కాబడిన నీటినే సరఫారా చేస్తూ వస్తున్న విషయం తెలిసింది. ఈ క్రమం లో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవ తీసుకొని పట్టణ, గ్రామీణ ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించేందుకుగాను చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో నింబగల్లులోని సీపీడబ్ల్యూ స్కీమ్ పంప్ హౌస్‌వద్ద 60 లక్షల రూపాయల నిధులతో రెండు మైక్రో స్యాండ్ ఫిల్టర్ యూనిట్లను ఏర్పాటు చేయిస్తున్నారు. మరో వారం రోజుల్లో వీటి ఏర్పాటు పనులు పూర్తి అవుతాయని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చెబుతున్నారు. రెండు మైక్రో ఫిల్టర్ యూనిట్లలో ఒక ఫిల్టర్ యూనిట్‌ను ఉరవకొండ పట్టణానికి, మరొక యూనిట్‌ను నింబగల్లు, బూదగవి, వెలిగొండ, రేణిమాకుపల్లి, రాయంపల్లి, నెరమెట్ల, వ్యాసా పురం గ్రామాలకు విని యోగిం చను న్నారు. ఒక్కో మైక్రో ఫిల్టర్ యూనిట్ 20 లక్షల లీటర్ల నీటిని శుద్ధిచేసి అందిస్తుందని అధికారులు చెబుతున్నారు. మైక్రో ఫిల్టర్ల వల్ల నీటిలోవున్న బ్యాక్టీరియా, వైరస్‌లు, ఇతర సూక్ష్మజీవులు తొలగించబడుతాయని చెబుతున్నారు. కాగా ఇప్పటికే ఉదిరిపికొం డ-ఉరవకొండ తాగునీటి పథకం పనులు పూర్తికాగా ఇటీవలే ట్రయల్ రన్ కూడా సక్సెస్ అయిన విషయం తెలిసిందే. సంవత్సరాల కాలంగా ఉరవకొండ పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి కష్టాలు దూరం కానుండగా కలుషితం లేని శుద్ధమైన తాగునీరు సరఫరా కానుంది.

## మహిళా సాధికారితకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

పుట్టపర్తి టౌన్, జూన్ 27, ప్రభాతవార్త

మహిళా సాధికారిక ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలకు అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి కోరారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో 26 మంది మెప్మా ఆర్ పి లకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాలను ప్రథమంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. మహిళా ఆర్థిక సాధికారికతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని భావించి సంఘాలను ఏర్పాటు చేశారన్నారు. ఈ రోజుల్లో చాలామంది మహిళలు సంఘాల ద్వారా అబి. వృద్ధి చెందుతున్నా రన్నారు. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి ఆర్ పి ఇబ్బందులు గుర్తించి మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ సహకారంతో ట్యాబ్‌లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ ట్యాబ్‌ల ద్వారా పథకాలు అమలు మరింత పారదర్శ కంగా పనులు చేపట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ పిసి గంగన్న, నాయకులు సామ కోటి ఆదినారాయణ, ప్రశాంతి, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు పద్మావతి, కార్యదర్శి రామ తులసమ్మ, టి ఎం సి రమాదేవి, మెప్మా సిబ్బంది ఆర్ పి లు పాల్గొన్నారు.



ట్యాబ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాజీ మంత్రి

## టిడిపి పట్టణ అధ్యక్షుడిగా బోయ గుణశేఖర్

గుంతకల్లు, జూన్ 27 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ పట్టణ నూతన అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన బోయ గుణశేఖర్ ఎంపిక య్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం వుంచి పట్టణ బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయ ణ స్వామిలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపే తానికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



బోయ గుణశేఖర్

## టిడిపి మండల అధ్యక్షుడిగా బండారు రామన్నచౌదరి

గుంతకల్లు, జూన్ 27 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా బండారు రామన్నచౌదరి ఎంపిక య్యారు. శుక్రవారం ఆయన మాట్లా డుతూ తనపై నమ్మకం వుంచి మండల బాధ్యతలు అప్పజెప్పిన పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరాం, మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామిలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామన్నచౌదరిని ఎమ్మెల్యే అభినందించారు.



రామన్నచౌదరిని అభినందిస్తున్న ఎమ్మెల్యే

## ప్రతి ఎకరానికి కృష్ణా జలాలను అందిస్తాం

**- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

పుట్టపర్తి టౌన్, జూన్ 27, ప్రభాతవార్త

నియోజకవర్గంలోని 193 చెరువులతోపాటు రెండు రిజర్వాలను కృష్ణా జలాలతో నిండి ప్రతి ఎకరానికి నీరు అందేలా చూస్తామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నా క్యాంటీన్ వెనుక వైపున ఉన్న నూ తన ఇరిగేషన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని 193 చెరువులతో పాటు రెండు రిజర్వేర్లను హంద్రీ నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలకు నింపుతామని పేర్కొన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందించే బాధ్యత ఇరిగేషన్ అధికారులు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైందని చెరువుల కర కట్టలే కాకుం డా తూములు మరమ్మత్తులు చేపట్టా లన్నారు. రైతుల సంక్షే మమే కూటమి ప్రభుత్వ లక్షమన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగే షన్ డి ఈ గంగాధర్, ఏ ఈ జమున బాయి తదితరులు పాల్గొన్నారు.



ఇరిగేషన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలలో మొదటి రోజు ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

**- భక్తులకు ఎటువంటి అంతరాయం కలగరాదు అధికారులను ఆదేశించిన ఎంపి అంబికా లక్ష్మీనారాయణ**

**- ఎంపి నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపి**

అనంతపురం, జూన్ 27 ప్రభాతవార్త బ్యూరో

నార్పల మండలం గూగూడు గ్రామంలో భక్తిశ్రద్ధలతో జరుగుతున్న శ్రీగూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాల తొలి రోజున పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల ఏర్పాట్లను తానే ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. వేడుకలు ఎలాంటి అంతరాయం లేకుండా జరగాలని అధికారులను ఆదేశించారు. ఉత్సవాల నిర్వహణకు దాదాపు రూ.50లక్షల ప్రత్యేక నిధులు తీసుకొని వచ్చిన ఎంపీ, వాటితో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. భక్తుల రాకపోకలకు అనుగుణంగా, వాటర్ ప్లాంట్, తాత్కాలిక సౌకర్యాల ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో జరుగుతున్న డ్రైనేజ్ పనులను, తాగునీటి పైప్ లైన్ పనులను పర్యవేక్షించారు. గూగూడు ఎస్సీ కాలనీలో రోడ్లపై నిలిచే నీటి సమస్యల నివారణకు డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. బ్రహ్మో త్సవాలు ప్రశాంతంగా సాగేందుకు అవసరమైన విద్యుత్, మంచినీరు, పరిశుభ్రత, భద్రత చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించి, ఎటువంటి అంతరాయాలు తలెత్తకుం డా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాభివృద్ధి, గూగూడు ఆలయ అభివృద్ధి కోసం తగిన నిధులు తెచ్చే ప్రయ త్నాలు కొనసాగిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



గూగూడు కుల్లాయిస్వామిని దర్శించుకుంటున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

## ఆదర్శ జిల్లాగా అనంత ఉండాలి

**- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో జిల్లా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి**

**- ఫిర్యాదులు వస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా అనంతపురం వుండాలని ఇందుకోసం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ప్రాథమిక కార్యక్రమాల అమలులో జిల్లా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, క్షేత్రస్థాయి అధికారులతో బాగా పని చేయి ంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో సానుకూల అవగాహనపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సకాలంలో, ప్రభావవంతంగా అమలు చేయాలన్నారు. ము ఖ్యమంత్రి ఆయా శాఖల పరిధిలో అమలు చేస్తున్న ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై చాలా సీరియస్‌గా వున్నారన్నారు. ఆయా శాఖల పరిధిలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సకాలంలో, మరింత ప్రభావవంతంగా అమలు చేయాలన్నారు. జిల్లాలో అధికారుల ప్రవర్తన సరిగా లేదు అనేది వస్తోందని, అలా వుండడానికి వీలు లేదన్నారు. అధికారుల వైఖరి వల్ల పలు అంశాల్లో జిల్లా ర్యాంకింగ్ తగ్గిపోతోందని, వారి ప్రవర్తన, వైఖరి మార్చుకో వాల్సిన బాధ్యత అధికారులపై వుందన్నారు. ఈ సానుకూల అవగాహనపైన జాయింట్ కలెక్టర్, డిఆర్‌ఓ, జిల్లా అధికారులు చిత్తశుద్ధి చూపించాలని, పనిచేయడంలో వైఫల్యం వున్న వారిపై చర్యలు తీసుకోవాల న్నారు. రాష్ట్రంలో అనంతపురం జిల్లా ఉత్తమ జిల్లాగా నిలవాలన్నారు. రెవెన్యూ, సర్వే శాఖ పరిధిలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయని, అధికారులు బాగా పనిచేయాలని, కిందిస్థాయి అధికారులతో కూడా బాగా పనిచేయించాల న్నారు. ప్రభుత్వం నుండి సానుకూల అవగాహన రిపోర్ట్ వచ్చే నెల వస్తు ందని, ఇందులో మంచి ఫలితాలు వచ్చేలా అధికారులు శ్రమ పెట్టి పని చేయాలన్నారు. ఆయా ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై నియో జకవర్గ ప్రత్యేక అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేసి నివేదిక అందించాలని, అం దుకు అనుగుణంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశి ంచారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఆర్‌ఓ ఏ.మలోల, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, మైన్స్ ఏజి ఆదినారాయణ, డిసిహెచ్‌ఎస్ పాల్ రవికుమార్, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున, జిల్లా టిబి అధికారి అనుపమ జేమ్స్, సివిల్ సప్లై డిఎం రమే ష్‌రెడ్డి, ఆర్టీసి ఆర్‌ఎం సుమంత్ ఆర్ ఆదోని, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్‌ఇ శేషాద్రిశేఖర్, సర్వే ఏడి రూప్లానాయక్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు సత్వర న్యాయం చేయండి

**అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తిరుపతిరావు డిమాండ్**

అనంతపురం జూన్ 27 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అగ్రిగోల్డ్ బాధితులకు సత్వర న్యాయం చేసి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాన్ని నిలుపుకోవాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు, అనంతపురం ఉమ్మడి జిల్లాల గౌరవాధ్యక్షుడు పి. నారాయణస్వామి లు డిమాండు చేశారు. శుక్రవారం నగరంలోని సిపిఐ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని గత ప్రభుత్వంలోనూ అనేక ఉద్యమాలు చేశామని 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చడానికి తమ అసోసియేషన్ కృషిచేసి విజయం సాధిం చిందని గుర్తు చేశారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో అగ్రిగోల్డ్ బాధితులను కలిశామని , పది సంవత్సరాలుగా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అనేక పోరాటాలు చేసిందన్నారు. 10 లక్షల కుటుంబాలకు 906 కోట్ల రూపాయలు ఇప్పించామని అన్నారు. చనిపోయిన 143 కుటుంబాలకు ఎఫ్‌ఐఆర్‌తో సంబంధం లేకుండా ఐదు లక్షల రూపాయలు తమ అసోసియేషన్ ద్వారా ఇప్పించగలిగామన్నారు. రాష్ట్రస్థాయిలో ఉన్నతాధికారుల కమిటీలు వేసి సిఐడి, అగ్రిగోల్డ్ బాధితులతో కలిపి కమిటీలు వేసిన ప్రభుత్వం సత్వర న్యాయం చేయాలని డిమాండు చేశారు. కూటమి ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారాలను కోసం స్పెషల్ కోర్టు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని దాన్ని అమలు చేయాలని వారు కోరారు. అగ్రి గోల్డ్ ఆస్తులు, రెవెన్యూ సమ స్యలు పరిష్కరించి వేలం ద్వారా అమ్మి బాధితులకు న్యాయం చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇవ్వడం అభినందించదగ్గ విష యం అన్నారు. అయితే వారి హామీ సత్వరం అమలులోకి తేవాలని లేని పక్షంలో భవిష్యత్తులో బాధితుల తో కలిపి మరో ఉద్యమానికి శ్రీకారం చూడతామవి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దేశ్వర్, జిల్లా అధ్యక్షులు నారాయణప్ప, సభ్యులు కుల్లాయప్ప, ధనుంజయ, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

## పారదర్శకంగా వార్డు అడ్మినిస్ట్రేటివ్ బదిలీలు

అనంతపురం జూన్ 27 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని నగర, పురపాలక సంస్థల్లో పనిచేస్తున్న వార్డు సచివాలయ అడ్మినిస్ట్రేటివ్ సెక్రట రీల బదిలీలు హాయ్ పారదర్శకంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రబుత్వ ఉత్తర్వుల మేరకు బదిలీల ప్రక్రియ నగరంలోని జయమనెమ్మ ఫంక్షన్ హాల్లో శుక్రవారం జిల్లా స్థాయి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు అనంతపురము నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి కన్వీనర్‌గా వ్యవహరించగా ఉమ్మడి అనం త పురం జిల్లాలోని మున్సిపల్ కమిషనర్ సభ్యులుగా వ్యవహరించారు. వార్డు అడ్మి నిస్ట్రేటివ్ కార్యదర్శుల బదిలలో బాగంగా మొత్తము ఉమ్మడి అనంత పురం జిల్లాలోని అడ్మినిస్ట్రేటివ్ కార్యద ర్శుల దాదాపు 174 మంది పాల్గొని వారి బాదిలలకు సంబందించిన వివరాలను లికిత పూర్వకుముగా సమర్పించడం జరిగినది. ఇదేవిధముగా శనివారం మిగిలిన ఐదు క్యాటగిరీల సచివాలయ ఉద్యోగులై..వార్డు ఎడ్యుకేషన్ వారికి ఉదయం 9 గం, వార్డ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ వారికి మధ్యాహ్నం 2 గం: జయమనెమ్మ ఫంక్షన్ హాల్, జీసస్ నగర్‌లో బదిలీల ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే..వార్డు శానిటేషన్ సెక్రటరీలకు ఉదయం 9 గం, వార్డు అమెనిటీస్ కు మధ్యాహ్నం 2 గం: పుష్ప ఫంక్షన్ హాల్, తపోవనం సర్కిల్‌లో నిర్వహిస్తారు.వార్డు ప్లానింగ్ కార్యదర్శులకు ఉదయం 9 గం నగర పాలక సంస్థ కార్యాలయ నూతన సమావేశ మందిరము నందు బదిలీల కౌన్సిలింగ్ చేపడుతున్నట్లు వెల్లడించారు. నగరంలోని వివిధ ప్రదేశాలలో ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమములో ఉమ్మడి జిల్లాలోని 11 మంది మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.




బదిలీలు ప్రక్రియ నిర్వహిస్తున్న కమిషనర్లు, హాజరైన వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు

## సజ్జల రాకతో వైసీపీ నేతల్లో ఉత్సాహం

( మొదటి పేజీ తరువాయి ) దిశ నిర్దేశం చేశారు. సభలో సజ్జల మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో తరచూ వైఎస్ జగన్ నామస్మరణ చేయడం మినహా జనాలకు చేసిందేమీ లేదని, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను వైసిపి కార్యకర్తలు జనం లోకి తీసుకెళ్లాలని, మీరిచ్చిన హామీలు ఎప్పుడు అమలు చేస్తారని టీడీపీ ఎమ్మెల్యేలను నిలదీసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వైయస్ జగన్ ను, వైసిపి పార్టీని లేకుండా చేయాలని కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని, చంద్రబాబు ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడే ప్రశ్నేలేదని, రాబోవు రోజుల్లో మేమే జైల్లోకొస్తామని జైల్ బరోకు పిలుపు ఇవ్వాల్సి వస్తుందేమోనని , ఇందుకు కార్యకర్తల సిద్ధం కావాలని , వైసీపీ కార్యకర్తలకు అండగా నిలబడతామని ఆయన వెల్లడించారు. వైసీపీ అధినేత ,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎక్కడికెళ్లినా కూటమి ప్రభు త్వం పోలీస్ భద్రతనే తగ్గిస్తూ వస్తున్నారని ,జెడ్ ప్లస్ బందోబస్తు ఉన్న పేరుకే తయారవుతోంది అని, వైసీపీ కార్యకర్తలే రోప్ పార్టీలుగా మారి రక్షణగా నిలబడాల్సి వస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల వైఎస్ జగన్మోహన్ రెడ్డి సత్తనపల్లి ప్రాంతానికి వెళ్తే పోలీస్ అధికారులు ఎన్ని నిర్బంధాలు పెట్టినా వైసీపీ కార్యకర్తలు, అభిమానులు వేరువేరు దారుల్లో ఉప్పెనలా కదిలి వచ్చారని, జగన్ ఎక్కడికి వెళ్ళినా జనం నుంచి స్పం దన కనిపిస్తోందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జనం రావడం లేదని, ఇటీవల గుంటూరు జిల్లా పర్యటన ఇందుకు నిదర్శనం అని సజ్జన రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. వైసీపీ కార్యకర్త సింగారయ్య మృతి కేసులో కూటమి ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తోంది. ఈ కేసులో జడ్జికి ఇచ్చిన నివేదికను పరిశీలిస్తే సింగారయ్య కారు కింద చనిపోయారని, ఏ 2 నుంచి ఏ 6 వరకు ఉన్న వ్యక్తులు కారుని ఇంకా స్పీడ్ గా పొమ్మని చెప్పినట్లు నివేదిక ఇచ్చారని, ఏ 6 గా వైయస్ జగన్ ఉన్నారని ఆయనకు గుర్తు చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు, ఇతర హామీలను అమలు చేయడం లేదని, వైయస్ జగన్ పాలనలో అమలు చేసి న పథకాలను గాలికి వదిలేశారని, కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు తెలియజేయాలని ఆయన కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి తన ప్రసంగంలో కూటమి ప్రభుత్వం అధికార ంలోకి వస్తుందని ఎన్నికలకు ముందు కేకే లాంటి పలు సర్వే సంస్థలు చెప్పాయని, ఆ సర్వే సంస్థలే ఇప్పుడు ఏం చెబుతున్నాయంటే ఇప్పుడు ఎన్నికలు జరిగితే రాయలసీమ జిల్లాల్లో తెలుగుదేశానికి ఒక్క సీటు రాదని , రాష్ట్రంలో 75 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు గెలిచే అవకాశాలు లేవని తేల్చేశాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రోజు దేవున్ని అయినా తలుచుకుంటాడో లేదో గాని వైయస్ జగన్ పేరు చెప్పని రోజే లేదన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతుల పరిస్థితి దారుణంగా తయారైంద ని, మద్యం షాపులు, బెల్ట్ షాపులు మాత్రమే విచ్చలవిడిగా నడుపుతు న్నారని, దేశంలో ఏ ముఖ్యమంత్రి చెప్పని విధంగా మన సీఎం చంద్రబాబు నాయుడు నాణ్యత గల మద్యాన్ని సరఫరా చేస్తానని చెప్పాడని ఆయన విమర్శించారు. సభలో వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరా మిరెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా వైసీపీ అధ్యక్షులు ఉషశ్రీ చరణ్, పార్టీ పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్ తమ ప్రసంగాల్లో కూటమి ప్రభుత్వం వైఫల్యాలు, అవినీతి అక్రమాలు, అమలు చేయని హామీల గురించి తీసుకెళ్లాలని వైసీపీ కార్యకర్తలకు, నాయకులకు విజ్ఞప్తి చేశారు. సభలో వైసీపీజిల్లా నేతలు శంకర్ నారాయణ, తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, దిద్దేకుంట శ్రీధర్‌రెడ్డి, వై వెంకట్రామిరెడ్డి, మహాలక్ష్మి శ్రీనివాస్, బోయ గిరిజ మ్మ, మంగమ్మ, దీపిక, వసీం, కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి, మీసాల రంగన్న, నార్పల సత్యనారాయణరెడ్డి, రఘునాథ్ రెడ్డి, అనంత చంద్రారెడ్డి, గుజిరి వెంక టేష్, ఓబిరెడ్డి, అశ్వత్త నాయక్, తదితరులు పాల్గొన్నారు. సింగనమల నియోజకవర్గం వివిధ మండలాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్, 22ఏ సమస్యల పరిష్కారానికి చర్యలు

( మొదటి పేజీ తరువాయి ) జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ, డిఎల్‌సి, డిఎల్‌ఎన్‌సి సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్‌ని, 22ఏ భూములను తొలగించేందుకు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వస్తున్న అర్జీలకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో 22ఏకు సంబంధించి 19 క్లెయిమ్స్‌ని విచారించడం జరగగా, అందులో 12 ఆమోదించగా, 3 తిరస్కరించగా, 4 దరఖాస్తులను పునః పరిశీలించా లన్నారు. డాటెడ్ ల్యాండ్స్‌కి సంబంధించి 28 క్లెయిమ్స్‌ని విచారించడం జరగగా, అందులో 24 క్లెయిమ్స్‌ని ఆమోదించగా, 4 క్లెయిమ్స్‌ని పునః పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, డిఆర్‌ఓ ఏ.మలోల, ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆయా మండలాల తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.